31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్లా

ఆదివారం 24 మే 2026 పేజీలు : 8

## విద్యార్థులకు బహుమతులు ప్రదానం



**కొడిమ్యాల, మే 23 (ఆంధ్రప్రభ ) :** కొడిమ్యాల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు గౌతం కృష్ణ, హర్షిత్ లకు జగిత్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ రాజగౌడ్ శనివారం బహుమతులను ప్రధానం చేసినట్లు కోచ్, ఫిజికల్ డైరెక్టర్ బూట్ల రాజామల్లయ్య తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈనెల 21న గురువారం కొడిమ్యాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో చెస్, బ్యాడ్మింటన్ మండల స్థాయి పోటీలు నిర్వహించారు. కాగా శనివారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్వామి వివేకానంద స్టేడియంలోని బ్యాడ్మింటన్ ఇండోర్ స్టేడియంలో జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ నిర్వహించిన బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి జగిత్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ రాజా గౌడ్ ముఖ్యఅతిథిగా -2లో

## సిఈఐఆర్ అప్లికేషన్‌ను

# సద్వినియోగం చేసుకోవాలి







- **సైబర్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**
- **జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 23 :** సెల్ ఫోన్ పోయిన, చోరీకి గురైన ఆందోళన చెందవద్దని సిఈఐఆర్ ద్వారా తిరిగి పొందవచ్చని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ అన్నారు. శనివారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పోగొట్టుకున్న, చోరి గురైన 117 మొబైల్ ఫోన్లను ( సుమారు 23 లక్షల విలువగల ) స్వాధీనం చేసుకొని బాధితులకు అప్పగించారు. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ పోయిన లేదా చోరీకి గురైన మొబైల్ ఫోన్లను త్వరిత గతిన పట్టుకోవడానికి సిఈఐఆర్ వెబ్సైట్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. సిఈఐఆర్ వెబ్సైట్లో వినియోగదారులు వివరాలను నమోదు చేసుకుంటే మొబై ల్స్ ని ఈ పోర్టల్ ద్వారా సులభంగా స్వాధీనం చేసుకునే ఆస్కారం ఉంటుం దని తెలిపారు. పోయిన సెల్ ఫోన్ల రికవరీ కోసం ఇన్స్పెక్టర్ స్థాయి అధికారి ఆధ్వర్యంలో ఒక ఆర్ఎస్ఐ, హెడ్ కాని స్టేబుల్, ఇద్దరు కానిస్టేబుల్ లతో ప్రత్యేక టీం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సిఈఐఆర్ పోర్టల్ ప్రారంభమైన నాటి నుండి ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 1838 ( 3,67,60,000 విలువగల ) ఫోన్ లను రికవరీ చేసి బాధితులకు అందించడం జరిగిందన్నారు. పోయిన సెల్ ఫోన్ పట్ల అశ్రద్ధ చేస్తే ఫోన్లలో ఉన్న వ్యక్తిగత ఆధారం గురించి నష్టాన్ని కాజేస్తుందన్నారు. ఇది -2లో

## కొనుగోలు కేంద్రాలకు

## వాహనాల సంఖ్యను పెంచాలి

- **లోడింగ్, అన్ లోడింగ్ వేగంగా చేయాలి**
- **కలెక్టర్ గరిమ అగ్రవాల్**
- **ధాన్యం కొనుగోలు ప్రక్రియపై టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించిన కలెక్టర్**



**చురకలు ప్రతినిధి, సిరిసిల్ల, మే 23 :** జిల్లాలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అవసరం ఉన్న చోట వాహనాల సంఖ్యను మరింత పెంచాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.ధాన్యం సేకరణ, తూకం వేసిన బస్తాల తరలింపు, వాహనాలు, హమాలీల సంఖ్య పెంచడం, మిల్లుల్లో ధాన్యం అన్ లోడింగ్, ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ వేగవంతం చేయడం, తదితర అంశాలపై శనివారం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, పౌర సరఫరాలు, సహకార శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, మెప్మా, రవాణా తదితర శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.కొనుగోలు కేంద్రాల్లో గన్ని బ్యాగులు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. ఆయా కొనుగోలు కేంద్రాల్లో సిద్ధంగా ఉన్న ధాన్యం బస్తాల తరలింపునకు ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు వాహనాలు సమకూర్చేలా చూడాలని జిల్లా రవాణా శాఖ అధికారి ని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం లోడింగ్, అపరెల్ పార్క్, గోదాములు, రైస్ మిల్లుల్లో అన్ లోడింగ్ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, హమాలీల సంఖ్య పెంచాలని సూచించారు. తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని చెప్పారు.

## కౌశిక్ రెడ్డి వ్యూహాత్మక మౌనం

**బండి భగీరథ పోక్సో కేసుపై స్పందించని ఎమ్మెల్యే కౌశిక్**



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ మే 23 :** సంచలనాలకు మారుపేరైన హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వ్యూహాత్మక మౌనాన్ని పాటిస్తున్నారు. ఆయన ఏది మాట్లాడినా దానిపై రాజకీయ దుమారం చెలరేగుతుంది. అటు కాంగ్రెస్ ఇటు బిజెపి రెండు కూడా కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలపై తరచుగా మండిపడుతుంటాయి. పలుసార్లు ఆ పార్టీల నేతలు కౌశిక్ రెడ్డి పై ఆయన కాన్వాయ్ పై దాడులకు కూడా ప్రయత్నం చేశారు. కేంద్ర మంత్రి బండి సంజయ్, బిజెపి ఎంపీ ఈటెల రాజేందర్, మంత్రి పొన్నం ప్రభాకర్ లతో పాటు మరికొందరికి అస్సలు కౌశిక్ రెడ్డి అంటే పడదు. కౌశిక్ రెడ్డి తరచుగా ముక్కుసూటిగా నిక్కచ్చిగా తీవ్రమైన పదునైన విమర్శలు ప్రత్యర్థులపై సంధిస్తుంటారు. కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావు పై ఎవరు విమర్శలు చేసిన ఆయన సహించరు. నియోజకవర్గంలోనూ కౌశిక్ రెడ్డి ఏది మాట్లాడినా ఆయన దిష్టిబొమ్మలు తరచుగా దహనం చేస్తుంటారు. అయినప్పటికీ కౌశిక్ రెడ్డి ఇవన్నీ పట్టించుకోకుండా తన కార్యక్రమాలను నిర్వహిస్తూ వెళ్తుంటారు. ఇటు సోషల్ మీడియాలో అటు జనంలో, మరోవైపు హైదరాబాదులోనూ ఎప్పుడు యాక్టివ్గా కనిపిస్తారు. అయితే ఇటీవల కేంద్ర మంత్రి బండి సంజయ్.. బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై విమర్శలు చేయడం, మరసటిరోజే కరీంనగర్ లో కౌశిక్ రెడ్డి ప్రెస్ మీట్ పెట్టి బండి పై తీవ్ర విమర్శలు చేయడం, దీనికి బండి వర్గం ఆగ్రహం చెంది కౌశిక్ రెడ్డి ఎమ్మెల్యే గంగుల నివాసంలో ఉండగా దాడి చేయడం సంచలనం రేపింది. ఆ తదుపరి రోజే బండి భగీరథ పోక్సో కేసు బయటకు వచ్చింది. అయితే ఈ కేసు పై కౌశిక్ రెడ్డి పెద్దగా స్పందించలేదు. అధిష్టానం నుండి వచ్చిన ఆదేశాల మేరకే ఆయన మౌనంగా ఉన్నట్టు తెలుస్తోంది. బండి భగీరథ కేసును బి ఆర్ ఎస్ పార్టీ.. విశ్రాంత పోలీసు -2లో

## రేకుర్తిలో

## ప్రభుత్వ భూములు అన్యక్రాంతం

- **పట్టించుకోని రెవెన్యూ అధికారులు**
- **కలెక్టర్ చొరవ చూపాలని విజ్ఞప్తి**



**చురకలు రూరల్,కరీంనగర్, మే 23 :** కరీంనగర్ రేకుర్తి లోని సర్వే నెంబర్ 116, 55 ప్రభుత్వ భూములలో కొత్తపల్లి తహశీల్దార్ రెవెన్యూ డివిజన్ అధికారి కొంత మందితో కలిసి ప్రభుత్వ భూములను ఖబ్జా కోరులు అప్పనంగా కాజేస్తున్నా సంబధిత ఆర్డీఓ ఎంఆర్ఓ లు ఆదేమి పట్టనట్టు వ్యవహరిస్తున్నారని రేకుర్తి గ్రామ మాజీ సర్పంచ్ ఓ. రాజయ్య జిల్లా కలెక్టర్ కు సమర్పించిన వినతిపత్రంలో కొరారు.కరీంనగర్ రేకుర్తి లోని సర్వే నెంబర్ లోని 116-ఎ.3-27 గుంటలు అలాగే 55 సర్వేనంబర్ లోని ఎ.10 ఎకరాల ప్రభుత్వ భూములను కొంత మంది ఆక్రమార్కులు కబ్జాచేసి సొమ్ము చేసుకుంటున్నా సంబధిత ఆర్డిఓ, ఎంఆర్ఓ లుఅస్సలు పట్టించుకొవడం లేదని ఆయన ఆవేద వ్యక్తం చేశారు.ప్రభుత్వ భూములను కాపాడవలసిన అధికారులు ప్రస్తుత తహశీల్దార్ వెంకటలక్ష్మి రెవెన్యూ డివిజన్ అధికారులు -2లో

## బిఆర్ఎస్ నాయకుల పరామర్శ



**వెల్గటూర్, మే 23:శ్రీ (ఆంధ్ర ప్రభ ):** మండలంలోని ప్రజల కోసమైనా,పార్టీ నాయకుల కోసమైనా ఎప్పుడు ముందుంటారు బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు పార్టీ లో ఒక నాయకుడికి గాని కార్యకర్తకు గాని ఆపద వస్తే ఏ విధంగా స్పందిస్తారో అనే విషయం ఈ ఘటనతో మరోసారి స్పష్టమైంది. వెల్గటూర్ మండలంలోని మొక్కట్రావు పేట గ్రామానికి చెందిన సీనియర్ బిఆర్ఎస్ పార్టీ నాయకుడు కొప్పుల ప్రసాద్ గత వారం రోజుల క్రితం కరీంనగర్ లో తన పనులు ముగించుకొని ఇంటికి తిరుగు ప్రయాణంలో ధర్మారం మండలంలోని కటికెనపల్లి వద్ద ఒక్కసారిగా వాతావరణంలో మార్పులు ఏర్పడి ఈదురు గాలులు సంభవించి ఒక్కసారిగా ఒక సన్నని వైర్ తన గొంతుకు తట్టుకొని సుమారు చాలా వరకు కట్ అయ్యి ముప్పై వరకు గొంతుకు కుట్లు పడ్డాయి దీంతో కరీంనగర్ లో ఓ ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి రాగా శనివారం బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు విషయం తెలుసుకుని ప్రసాద్ ను పరామర్శించారు. ప్రమాద ఘటన పై పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కొప్పుల ప్రసాద్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులతో కూడా మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు చల్లురి రాంచెందర్ గౌడ్,ప్రధాన కార్యదర్శి జూపాక కుమార్,గ్రామ శాఖ అధ్యక్షుడు యాగండ్ల మల్లేష్,మాజీ మండల అధ్యక్షుడు మూగల సత్యం,కొప్పుల సురేష్, మాల్యాల అంజి పాల్గొన్నారు.

## బట్టపెల్లిలో ఉపాధి హామీ పనుల పరిశీలన



**సారంగాపూర్, మే 23 (ఆంధ్రప్రభ ):** సారంగాపూర్ మండలంలోని బట్టపెల్లి గ్రామంలో కొనసాగుతున్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులను ఎంపీడీఓ సలీమ్ పరిశీలించారు. పనుల నిర్వహణ, కూలీల హాజరు, పని పరిస్థితులను ఆయన పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పని ప్రదేశంలోనే కూలీలతో కలిసి భోజనం చేసి వారి సమస్యలు, అవసరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం చేపడుతున్న ఉపాధి హామీ పనులను నాణ్యతతో పూర్తి చేయాలని, కూలీలకు తాగునీరు, నీడ వంటి మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది, గ్రామ ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

## రైతులకు అందుబాటులో రాయితీ పచ్చిరొట్ట విత్తనాలు



**కొడిమ్యాల, మే 23 (ఆంధ్ర ప్రభ ):** కొడిమ్యాల మండలంలోని మూడు వ్యవసాయ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు అయిన కోడిమ్యాల, పూడూరు మరియు తిర్మలాపూర్ మరియు ఆగ్రోస్, కోడిమ్యాల లలో జనుము,జీలుగ విత్తనాలు అందుబాటులో కలవని, ఆయా సొసైటీ పరిధి రైతులు సంబంధిత రైతువేదిక లో వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద పర్మిట్ తీసుకోనీ పచ్చి రొట్టె విత్తనాలు పొందగలరని తెలిపారు. రైతు చెల్లించాల్సిన జీలుగా 30 కిలోల సంచి ధర రూ. 2452.50,జనుము 40 కిలోల సంచి ధర రూ. 3110 కావున కావలసిన రైతులు తమతో పట్టదారు పాసు పుస్తకం కాపీ, ఆధార్ కార్డు కాపీ తీసుకుని రావాలని కోరారు.శనివారం కోడిమ్యాల మండల కేంద్రంలో గల సొసైటీ,కోడిమ్యాల లో పాక్స్ చైర్మన్ రాజా నారింగ రావు ,సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి గార్లు రైతులకి జనుము విత్తనాలు పంపిణీ చేశారు.

# సిఈఐఆర్ అప్లికేషన్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**మొదటి పేజీ తరువాయి....**ఇది వ్యక్తిగత, సామాజిక భద్రతకు భంగం కలుగుతుందన్నారు. దొంగిలిం చిన ఫోన్లను నేరాలకు పాల్పడే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ సిఈఐఆర్ వెబ్సైట్లో వివరాలు నమోదు చేసుకోవాల న్నారు. అదే విధంగా ఎవరైనా సెకండ్ హాండ్ ఫోన్ లు కొనే ముందు అప్లికేషన్లో ఆ ఫోన్ యొక్క వివరాలను ఐఎంఈఐ నంబర్లు నమోదు చేసి చెక్ చేసుకోవాలని తద్వారా అట్టి ఫోన్ ఆ ఫోన్ యొక్క స్టేటస్ తెలుస్తుంది అన్నారు. అదేవిధంగా ఎవరికైనా సెల్ఫోన్లు దొరికితే సంబంధిత పోలీస్ స్టేషన్లో గాని లేదా ఆ నెంబర్ వారికి ఫోన్ చేసి వారికి అప్పగించాల్సిం దిగా సూచించారు. ఈ సందర్భంగా సాంకేతికతను ఉపయోగించి మొబైల్ ఫోన్లో రికవరీ చేయడంలో ప్రతిభ కనబరిచిన ఐటి కోర్ ఇన్స్పెక్టర్ సిఈఐఆర్ టీం ను జిల్లా ఎస్పీ గారు అభినందించి రివార్డ్ అందజేశారు.

**సైబర్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..**

పెరిగిన సాంకేతిక పరిజ్ఞానికి అనుగుణంగా సైబర్ మోసగాళ్లు వివిధ రూపాల్లో ప్రజలను బురిడి కొట్టించి డబ్బులు దండుకుని మోసాలకు పాల్పడుతున్నారని ఇలాంటి వాటిపై అందరు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఫేక్ ఫోన్ కాల్స్ కు స్పందించకపోవడమే మంచిదని, ఇంట ర్నేషనల్ కాల్స్, కొత్త నంబర్ల నుంచి ఫోన్ వస్తే అప్రమత్తంగా ఉండాలన్నారు. అజ్ఞాత వ్యక్తుల కు ఎలాంటి వ్యక్తిగత వివరాలు ఇవ్వొద్దని సూచించారు. ఒకవేళ మోసానికి గురైతే వెంటనే సైబర్ క్రైం హెల్ప్ లైన్ నంబర్ 1930 ఫోన్ చేయాలని కోరారు. లేదంటే స్థానిక పోలీస్ స్టేషన్‌ను సంప్రదించి ఫిర్యాదు చే యాలని సూచించారు. ఈ సందర్భంగా బాధితులు తమ ఫోన్ పోయినా విధా నాన్ని వారు ఫోన్ పోయినప్పుడు అవలంబించిన విధానాన్ని తెలియజేశారు. సాంకేతికతను ఉపయోగించి పోయిన సెల్ ఫోన్లను తిరిగి కనిపెట్టి తమకు ఇచ్చినందుకు బాధితులు ఎస్పీకి ఆనందంతో కృతజ్ఞతలు తెలిపారు.

తండ్రి కానుకగా ఇచ్చిన మొబైల్‌ను ట్రేస్ చేసి బాధితురాలికి అందజేత..

రచన తన తండ్రి పుట్టినరోజు కానుకగా ఇచ్చిన మొబైల్ ఫోన్‌ను అనుకోకుండా పోగొట్టుకుంది. ఫోన్ కోసం ఎంత వెతికినా దొరకకపోవడంతో ఆమె వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్‌ను సంప్రదించి ఫిర్యాదు చేసింది. ఫిర్యాదుపై వెంటనే స్పందించిన పోలీసులు, మొబైల్ ఫోన్‌కు సంబంధించిన ఐఎంఈఐ వివరాలను సేకరించి సిఈఐఆర్ పోర్టల్‌లో నమోదు చేశారు. అనంతరం సాంకేతిక ఆధారాల సహాయంతో ట్రాకింగ్ నిర్వహించి ఆ మొబైల్ ఫోన్‌ను ట్రేస్ చేసి రికవరీ చేశారు.రికవరీ చేసిన మొబైల్ ఫోన్‌ను బాధితురాలు రచనకు తిరిగి అందజేయగా, తన తండ్రి ప్రేమతో ఇచ్చిన అమూల్యమైన కానుకను తిరిగి పొందడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా సహకరించిన పోలీసు అధికారులు మరియు సిఈఐఆర్ టీంకు రచన కృతజ్ఞతలు తెలిపారు.

దేవాలయంలో దొంగిలించిన మొబైల్ ఫోన్‌ను ట్రేస్ చేసి బాధితురాలికి అందజేత..

మంజుల తన కుటుంబ సభ్యులతో కలిసి దేవాలయానికి వెళ్లిన సమయంలో ఆమె మొబైల్ ఫోన్‌ను గుర్తుతెలియని వ్యక్తి దొంగిలించారు. ఫోన్ కనిపించకపోవడంతో జరిగిన విషయాన్ని గుర్తించిన మంజుల వెంటనే మొబైల్ ఫోన్ ఐఎంఈఐ నంబర్‌ను సిఈఐఆర్ పోర్టల్‌లో నమోదు చేసి ఫిర్యాదు చేశారు.ఫిర్యాదుపై స్పందించిన సిఈఐఆర్ టీం సాంకేతిక ఆధారాల సహాయంతో మొబైల్ ఫోన్ ట్రాకింగ్ ప్రారంభించింది. అనంతరం ఆ మొబైల్ ఫోన్‌ను ట్రేస్ చేసి రికవరీ చేసి బాధితురాలు మంజులకు తిరిగి అందజేశారు.

రోడ్డు ప్రమాదంలో పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను ట్రేస్ చేసి బాధితుడికి అందజేత...

వరుణ్ కుమార్ అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై వెళ్తున్న సమయంలో రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. ఆ ప్రమాదంలో ఆయన మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నారు. అనంతరం బాధితుడు తన మొబైల్ ఫోన్ ఐఎంఈఐ నంబర్‌ను సిఈఐఆర్ పోర్టల్‌లో నమోదు చేసి ఫిర్యాదు చేశారు.ఫిర్యాదుపై స్పందించిన పోలీస్ సిఈఐఆర్ టీం వెంటనే ట్రాకింగ్ ప్రారంభించి, సాంకేతిక ఆధారాల సహాయంతో మొబైల్ ఫోన్‌ను ట్రేస్ చేసి రికవరీ చేశారు. అనంతరం ఆ మొబైల్ ఫోన్‌ను బాధితుడు వరుణ్ కుమార్‌కు తిరిగి అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చేతన్ నితిన్, సైబర్ క్రైమ్ ఎస్.ఐ దినేష్, సిఈఐఆర్ టీం హెడ్ కానిస్టేబుల్ మహముద్, కానిస్టేబుల్ అజర్, అనూష, ప్రశాంత్, పాల్గొన్నారు.

## రేకుర్తిలో ప్రభుత్వ భూములు అన్యక్రాంతం

**మొదటి పేజీ తరువాయి...**
ఆక్రమార్కులకు కొమ్ము కాస్తూ సొమ్ము చేసుకుంటున్నారని ఆయన ఆరోపించారు. దీనిపై మళ్ళీ ఫిర్యాదు చేసినప్పటికి తహశీల్దార్ ఆర్.డి.ఓ. పట్టించుకోవడం లేదుని, అలాగే ప్రభుత్వ భూమిలో వెలసినఅక్రమనిర్మాణాలను తొలగించడం లేదని ఆయన ఆరోపించారు. అవినితి అధికారుల వలన రేకుర్తిలోని కొట్ల రూపాయల విలువైనా ప్రభుత్వ భూములు ఖబ్జాకు గురి అవుతున్నా ఎవరు పట్టించుకోకపోవడం బాదాకరమన్నారు.ప్రభుత్వ భూములను కాపడటంలో బాద్రత వహించాల్సిన తహశీల్దార్ ఆర్.డి. ఓ లు అవినీతి దొరణితో వ్యవహరించడం వలన అనేక భూములు అక్రమార్కుల పాలవుతు న్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్ని ఆస్తులు సంపాదించిం చారో, వారి బంధువులు, బినామీ ఆస్తుల పేరు మీద కూడా విచారణ జరిపి బాద్యులపై కటినన చర్యలు తీసుకోవాలని కొరారు.ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందదించి ప్రభుత్వభూములలో అక్రమగా వెలసిన అక్రమ నిర్మాణాలు తొలగించాలని రేకుర్తిలోని ప్రభుత్వభూములు ఖబ్జాకు గురికాకుండా చూడాలని కోరారు.

## విద్యార్థులకు బహుమతులు ప్రదానం

**మొదటి పేజీ తరువాయి....** హాజరయ్యారు. కొడిమ్యాల మండల స్థాయిలో చెస్ విభాగంలో గౌతమ్ కృష్ణ, బ్యాడ్మింటన్ విభాగంలో కట్టెకోల హర్షిత్ లు విజయం సాధించగా అడిషనల్ కలెక్టర్ వారికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా డివైఎస్ ఓ డాక్టర్ కోరుకంటి రవికుమార్ ,జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ వాణి-శ్రీనివాస్ తదితరులు గౌతమ్ కృష్ణ , హర్షిత్ లను అభినందించినట్లు కోచ్ ఫిజికల్ డైరెక్టర్ బూట్ల రాజమల్లయ్య తెలిపారు. కొడిమ్యాల మండలానికి చెందిన విద్యార్థులు గౌతం కృష్ణ, హర్షిత్ లు బహుమతులు అందుకోవడం పట్ల మండల విద్యాధికారి ఐత శ్రీనివాస్, మండల పరిషత్ అభివృద్ధి అధికారిని స్వరూప, ఎస్సై ఎస్. సందీప్ ,హెచ్ ఎం ఆచి విజయేంద్ర ,ఉపాధ్యాయ బృందం తదితరులు విద్యార్థులను అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.

## కౌశిక్ రెడ్డి వ్యూహాత్మక మౌనం

**మొదటి పేజీ తరువాయి...**
అధికారి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు అప్పగించినట్టు తెలుస్తోంది. దీనిపై ఆయనే పలుసార్లు ప్రెస్మీట్లో మాట్లాడారు తప్ప ఇతర నాయకులు తక్కువగానే స్పందించారు. ఇది కూడా వ్యూహాత్మకమైన అని తెలుస్తోంది. ఈ వివాదమైన అంశంపై కౌశిక్ రెడ్డి మాట్లాడితే.. దాన్ని ప్రత్యర్థులు అస్త్రంగా తీసుకుంటారని, ప్రస్తుతం బండి సంజయ్ ఉన్న దృష్టిని తప్పిస్తాయని గులాబి అధిష్టానం భావించినట్టు తెలుస్తోంది. ప్రస్తుతం బండి భగీరథ కేసు ప్రింటింగ్ లో ఉన్నందున.. వేరే అంశాలు తెరమీదకి రాకుండా బి ఆర్ ఎస్ జాగ్రత్త పడుతోంది. స్థానిక నియోజకవర్గంలో తరచుగా కాంగ్రెస్ నేతలు కౌశిక్ రెడ్డి ని విమర్శిస్తున్న ఆయనతోపాటు ఆ పార్టీ నేతలు ఎవరు ఆ విమర్శలకు స్పందించడం లేదు. కాంగ్రెస్ నేతలు కౌశిక్ రెడ్డిని హుజురాబాద్ లో తిరగనివ్వమని, అంతు చూస్తామని, బుద్ధి చెప్తామని విమర్శిస్తున్నప్పటికీ ఆయన మాత్రం ఇప్పటివరకు కాంగ్రెస్ నేతల పేర్లను కూడా తన ప్రెస్మీట్లో ఉచ్చరించకపోవడం గమనార్హం. ఒకవేళ కాంగ్రెస్ నాయకుల పేర్లు చెప్తే అనవసరమైన ప్రాధాన్యత ఇచ్చినట్లు అవుతుందని ఆయన భావిస్తున్నట్టు తెలుస్తోంది. కౌశిక్ రెడ్డి మౌనం పై రాజకీయ వర్గాల్లో మాత్రం కి జోరుగా చర్చ జరుగుతోంది.

## జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ చైర్మెన్‌గా దూమల రాజ్‌కుమార్

**జగిత్యాల ప్రతినిధి, మే 23 (ఆంధ్రప్రభ ):** జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ చైర్మన్‌గా దూమల రాజ్ కుమార్ ను నియమిస్తూ శుక్రవారం గాంధీ భవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో రాష్ట్ర ఎస్సీ సెల్ చైర్మన్ కవ్వంపల్లి సత్యనారాయణ ప్రకటించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజంగి నందయ్య వారికి నియామక పత్రం అందచేశారు.అనంతరం దూమల రాజ్ కుమార్ మాట్లాడుతూ ఈ నియామకానికి సహకరించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందయ్యలకు, తనకు బాధ్యతలు అప్పగించిన కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, ముఖ్యంగా ఎస్సీ వర్గాల అభ్యున్నతికి అంకితభావంతో పనిచేస్తానని పేర్కొన్నారు.ప్రజా పాలనా ప్రభుత్వ పార్టీ కార్యక్రమాలను గ్రామ స్థాయి వరకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానన్నారు.

### కేంద్రీయ విద్యాలయం స్థలం విషయంలో

# అనవసర రాద్ధాంతం చేయవద్దు

**-ఎమ్మెల్యే డా. సంజయ్ ఆధ్వర్యంలోనే జగిత్యాల అభివృద్ధి**

**-జగిత్యాల డిసిసి అధ్యక్షుడు గాజంగి నందయ్య**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 23 :** కేంద్రీయ విద్యాలయం స్థలం విషయంలో అనవసర రాద్ధాంతం చేయవద్దని,ఎమ్మెల్యే డా.సంజయ్ ఆధ్వర్యంలోనే జగిత్యాల అభివృద్ధి జరుగుతుందని జగిత్యాల డిసిసి అధ్యక్షుడు గాజంగి నందయ్య అన్నారు. శనివారం జగిత్యాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజంగి నందయ్య మాట్లాడుతూ కేంద్రీయ విద్యాలయం స్థలం విషయంలో అనవసర రాద్ధాంతం అవసరం లేదని,సంజయ్ కుమార్ పలు చోట్ల పరిశీలించి స్థలాలు విద్యార్థులకు అనుకూలంగా ఉన్నాయన్నారు.భోగ శ్రావణి హయాంలో జగిత్యాల మున్సిపల్ పూర్తిగా అవినీతిమయంగా మారిన విషయం మర్చిపోవద్దని,ఖర్జూర మొక్కలు నాటితే ఈత పండ్లు కాస్తున్నాయని ఏద్దేవా చేశారు.హైదరాబాద్‌లో వ్యాపారం చేసుకుంటూ మెరుపుతీగ లాగ జగిత్యాలకు వచ్చి ఏదో మాట్లాడితే ప్రజలు నమ్మరు ప్రజలు అన్ని గమనిస్తున్నారన్నారు.ఎంపీ అరవింద్ పసుపు బోర్డు అని చెప్పి రైతులను మోసం చేశారని, స్పైస్ బోర్డు తో రైతులకు లాభం లేదన్నారు.జగిత్యాల అభివృద్ధికి ఎమ్మెల్య్ డా.సంజయ్ కుమార్ నిరంతర కృషి ప్రధాన కారణమన్నారు.భోగ శ్రావణి మాట అదుపులో పెట్టుకొని మాట్లాడాలని లేకుంటే తగిన బుద్ధి చెప్పాల్సి వస్తుందన్నారు.భోగ శ్రావణి మాటలు దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉన్నాయని,కేంద్రీయ విద్యాలయం స్థలం కేటాయింపులో జగిత్యాల నియోజకవర్గమని పెట్టకుండా చల్ గల్ అని పెట్టీ కావాలని విద్యార్థులను నాణ్యమైన చదువుకు దూరం చేసే ప్రయత్నం ఎంపీ అరవింద్ చేస్తున్నా రన్నారు.స్థలం కేటాయించాల్సిన బాధ్యతరాష్ట్ర ప్రభుత్వానికి ఉంటుందని,కాని చల్గల్ అని జీవో తేవడంలో రాజకీయకోణం దాగుందన్నారు.కేంద్రీయ విద్యాలయంలో 4 తరగతిలతో 240 మంది విద్యార్థులకు ఉపయోగమని,అందులో కేంద్ర రాష్ట్ర ఉద్యోగుల పిల్లలకు ప్రాధాన్యం ఇస్తారని,ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్స్‌లో దాదాపు 2500మంది విద్యార్థులకు నాణ్యమైన బోధన మరియు వసతులు తెలంగాణ ప్రభుత్వం అందిస్తుందన్నారు.వాలంతరీ చాలా విలువైన స్థలమని,అందుకే 2ఎకరాలు కేటాయించారనన్నారు.ఇతర చోట్ల అనువైన స్థలం కూడా ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ప్రతిపాదించారని, జగిత్యాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న నాయకులు ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అని అన్నారు.అవసరమైతే మీకు మాట్లాడే భాషా పై,రాజకీయ అవగాహనపై ట్యూషన్ చెప్పిస్తామన్నారు.జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో యావర్‌రోడ్డు విస్తరణ అవుతుందన్నారు.ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి శ్రీనివాస్,టీపీసీసీ సెక్రటరీ బండ శంకర్,మాజీ మున్సిపల్ చైర్మన్‌లు గిరి నాగభూషణం,అడువల జ్యోతి లక్ష్మణ్,కో ఆప్షన్ సభ్యులు గట్టు సతీష్,లక్ష్మణ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్త మోహన్,జిల్లా యూత్ అధ్యక్షులు బీరం రాజేష్,కౌన్సిలర్లు దయాల చంద్రకళ శంకర్,స్వప్న గిరిధర్,పద్మ రాజేందర్, మమత రామకృష్ణారెడ్డి, నాయకులు ప్రవీణ్‌రావు,పులి నర్సయ్య పాల్గొన్నారు.

# బాధిత గౌడ కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

**-మాజీ ఎమ్మెల్యే సుంకే రవి శంకర్**



**చురకలు విలేకరి, మల్యాల, మే 23 :** బాధిత గౌడ కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవి శంకర్ అన్నారు. మల్యాల మండలంలోని తక్కల్లపెల్లి గ్రామంలో అగ్నిప్రమాదానికి గురై దాదాపు 1800 ఈత తాటిచెట్లతో పాటుగా రైతుల గడ్డివాములు కూడా కాలిపోవడంతో మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ బాధిత గౌడ,రైతులను శనివారం పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈత వనాలపైనే ఆధారపడి జీవిస్తున్న దాదాపు 150,గౌడ కుటుంబాలు ఉపాధి కోల్పోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. చెట్లు పూర్తిగా కాలిపోవడంతో కుటుంబాలు రోడ్డున పడిన పరిస్థితి ఏర్పడిందన్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టంపై పూర్తి స్థాయి సర్వే నిర్వహించి బాధిత కుటుంబాలకు తక్షణ ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు.గౌడ సంఘ సొసైటీలకు కొత్త ఈతచెట్లు మంజూరు చేసి తాటివనాల పునరుద్ధరణ చేపట్టాలని కోరారు.గతంలో కేసీఆర్ ప్రభుత్వం గౌడలకు పన్నుల రద్దు,5లక్షల ప్రమాద బీమా వంటి చర్యలతో అండగా నిలిచిందని గుర్తు చేశారు.ప్రస్తుతం మాత్రం గౌడల సమస్యలపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు.ఎండాకాలంలో తరచూ ఈతవనాలు అగ్నికి ఆహుతవుతున్న నేపథ్యంలో ముందస్తు చర్యలు అవసరమన్నారు.కలెక్టర్, ఎక్సైజ్ శాఖ అధికారులు వెంటనే స్పందించి బాధిత కుటుంబాలకు రూ.1లక్ష రూపాయల ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# పొలాల్లో వరికొయ్యలకు నిప్పు. ఎండతీవ్రతతో గ్రామాలకు ముప్పు





**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మే 23 :** పొలాల కోతలు పూర్తికావడం తోవరికొయ్యలకునిప్పుపెట్టడంతో మంటలు చెలరేగి ఎండతీవ్ర వల్ల సమీపంలోని గ్రామాలకు మంటలు వ్యాపించిప్రమాదాలు ఏర్పడే పరిస్థితి నెలకొంది.ఈ మధ్య జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంతోపాటు చాలాచోట్ల రైతులు వరి కొయ్యలకు నిప్పు పెట్టడం వల్ల గడ్డివాములు దగ్ధంకావడంతో పాటు గ్రామాల ప్రజలు భయ భ్రాంతులకు లోనవుతున్నారు.ఇదిలాఉంటే వరికొయ్యలు, మొక్కజొన్నకర్రలు కాల్చవద్దని పంట అవశేషాలను కాల్చడం వల్ల నేలలో సారవంతం తగ్గుతుందని,గాలిలో కాలుష్యం పెరగడంతో మన ఆరోగ్యాలు దెబ్బ తింటాయని, చట్టపరమైనచర్యలుఉంటాయానివ్యవసాయశాస్త్రవేత్తలు హెచ్చరికలు చేస్తున్నారు. పర్యావర నాన్ని కాపాడుకోవాలని పంట అవశే షాలను కాల్చకుండా గ్రామాల్లో చర్యలు చేపట్టేందుకు రైతులకు అవగాహనకల్పించాలని,డప్పు చాటింపుచేయాలని,వరికొయ్యలు కాల్చకుండా,ప్రమాదాలుజరగకుండా చూడాలని శాస్త్ర వేత్తలు కోరారు.

## కొండగట్టు అంజన్నను దర్శించుకున్న జగిత్యాల ఎస్పీ



**చురకలు విలేకరి,మల్యాల,మే 23 :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు అంజన్నను శనివారం జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వస్తి వేదమంత్రాలతో సాదారంగా ఆహ్వానించిన అనంతరం ఎస్పీ అశోక్ కుమార్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉప ప్రధాన అర్చకుడు మారుతి ప్రసాద్ ఎస్పీకి శేష వస్త్రం కప్పి లడ్డు ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ ఉపాధ్యాయుల చంద్ర శేఖర్, టెంపుల్ ఇన్స్పెక్టర్ చెక్కిళ్ల అశోక్, స్థానిక ఎస్సై నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంజన్న నిత్యాన్నదాన సత్రంకు లక్ష విరాళం



**చురకలు విలేకరి,మల్యాల,మే 23 :** మంచిర్యాల జిల్లా జన్నారం మండలం రోటి గూడ వాస్తవ్యులు ఉప్పు కిరణ్ శ్రీలత దంపతులు కొండగట్టు అంజన్న దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన అనంతరం భక్తులకు ఉచిత అన్నదానం నిమిత్తం నిత్యాన్నదానంకు ఒక లక్షరూపాయలు విరాళంగా ఆలయ అధికారులకు అందజేశారు.ఆలయ అధికారులు విరాళాధాతకు రసీదు అందజేశారు.ఉప ప్రధాన అర్చకులు మారుతీ ప్రసాద్ శేషవస్త్రం కప్పి లడ్డుప్రసాదం అందించారు.

## నూతన నియామకం



**చురకలు విలేకరి,జగిత్యాల,మే 23 :** ది అఖిల్ భారతీయ విశ్వకర్మ మహాసభ డిస్టిక్ యూత్ కోఆర్డినేటర్‌గా బ్రహ్మశ్రీ ముమ్మిడి హరీష్ చారిని నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు నౌండ్ల సంతోష్ చారి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రహ్మశ్రీ ముమ్మిడి హరీష్‌చారి ఎన్నో సంవత్సరాలుగా సంఘ సేవ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ,ఆపదలో ఉన్న ఎంతోమందికి సహాయ సహకారాలు అందించి మంచి పేరు సంపాదిం చారని పేర్కొన్నారు.వారు మరింతగా సామాజిక సేవకార్యక్రమాలు నిర్వహిం చాలని భావించి ఈ సముచితమైన బాధ్యతను అప్పగించినట్లు తెలిపారు.


## స్టేట్ ర్యాంక్ సాధించిన విద్యార్థి



**చురకలు ప్రతినిధి, కమాన్‌పూర్ మే 23 :** పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం. ఘనశ్యాందాస్ నగర్ గ్రామపంచాయితీ పరిధిలోని ప్రముఖ పాఠశాల అయిన యూనివర్సల్ నీట్ ఐఐటీ పౌండేషన్ హై స్కూల్ విద్యార్థి ఆదిత్యవర్మ 10వ తరగతి లో 10పాయింట్స్ సాధించి పాలిసెట్ పరీక్షలో స్టేట్ 21వ ర్యాంక్ సాధించాడు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మహ్మద్ ఇస్మాయిల్ మరియు ప్రధానోపాధ్యాయులు సయ్యద్ అఫ్జల్ మరియు ఉపాధ్యాయులు విద్యార్థిని అభినందించారు.

# ప్రేమ.. త్యాగం... విశ్వాసాల పరిపూర్ణ స్వరూపం హజ్

ఇస్లామ్ లోని ఐదు మౌలిక సుత్రాల్లో 'హజ్ -ఒకటి అంటే, ఒక నిర్ణీత కాలంలో, ఒక నిర్ణీత సమయంలో అల్లాహ్ ప్రేమలో, అల్లాహ్ ఆదేశ పాలనలో ఆయన సన్నిధిలో హాజరు కావడం... ఆయన ప్రియప్రవక్త హ్రజత్ ఇబ్రాహీం (అ) ఆదరణా విధానాన్ని అను కరించడం... ఆయన ఆచరణ తో, ఆయన విధానాలతో సంబంధాన్ని ఏర్పరచుకొని విధేయతను నిరూపించుకో వడం.. శక్తిమేరకు, స్థోమత మేరకు ఇబ్రాంహీం గారి మనో స్థితి, భావోద్రేకాలు,ఆచార వ్యవహారాల్లో పాలుపంచుకోవడం,ఆయన సంప్రదా యాలతో మమేకం కావడం, వాటిలో లీనమవ్వడం.కాని 'హజ్' వీటన్నింటి పరిపూర్ణ ప్రతిరూపం.పట్టిన బట్టలకు బదులు శవ వస్త్రాల్లాంటి బట్టలు ధరించడం,తలపై కూడా కప్పుకోక పోవడం,తల వెంట్రుకలు,గోళ్ళు కత్తిరించుకోకపోవడం,తల దువ్వక పోవడం,సుగందం అలుము కోకుండా, ఎలాంటి బాహ్య అలంకరణలకు తావివ్వ కుండా 'లబ్బైక్ లబ్బైక్' అంటూ నినదిస్తూ దైవగృహం చుట్టూ ప్రదక్షిణలు చేయడం, దాని ఒక మూలన అమరి ఉన్న నల్లని శిల (హ్రజా అస్వద్ )ను ముద్దాడడం, దాని గోడలకు హత్తుకుపోయి దీనంగా విలపించడం,సపా, మర్వాల మధ్య పరుగులు తీయడం,తరువాత మక్కా నగరం వదిలేసి,మీనా,అరపాత్,



ముజజలిపా లాంటి ఎడారుల్లో ప్రవేశించడం,మాటి మాటికీ షైతాన్ స్థంభాలపై (జమరాత్)రాళ్ళు రువ్వడం ఈ పనులన్నీ కేవలం ప్రేమాభిమానాల్లో పీకల్లోతు మునిగినవాళ్ళు మాత్రమే చేయగలరు.ఈ ప్రేమాభిమానాల ఆచారానికి,సంప్రదా యానికి అద్యుడు హ్రజత్ ఇబ్రాహీం అలైహిస్సలాం. ఈయనగారి ఈ ఆచరణ దైవానికి ఎంతగా నచ్చిందంటే,ఆయన దివ్య సన్నిధిలో ప్రత్యేక హాజరీ అయినటు వంటి 'హజ్' వగైరాల్లో వాటిని తప్పని సరిగా ఆచరించాలని నిర్ణ యించాడు. హ్రజత్ ఇబ్రాహీం గారి ఈ మొత్తం ఆచరణల సంపూర్ణ స్వరూపమే 'హజ్' జిల్ హజ్ నెల 10వ తేదీన అరేబియా లోని మక్కాలో హజ్ ఆరాధన జరుగు తుంది.ఆర్థిక స్థోమత ఉన్నవారు ఇలాంటి ప్రేమ,విశ్వాస ప్రకటనతో 'హజ్ యాత్రకు వెళతారు.అదేరోజు ప్రపంచంలోని ముస్లింలంతా తమ తమ ఇళ్ళ వద్దనే ఈదుల్ అజ్ హా జరుపు కుంటారు.ఇళ్ళవద్దనే ఖుర్బానీలూ ఆచరిస్తారు.ఆ స్తోమత కూడా లేకపోతే రెండు రకతుల నమాజ్ చేసినా దయామయుడైన అల్లాహ్ హజ్, ఖుర్బానీలు ఆచరించిన వారితో సమానంగా పుణ్యఫలం ప్రసాదిస్తాడు. ఆయన తన దాసుల చిత్తశుద్ధిని, సంకల్పాన్ని మాత్రమే చూస్తాడు. ఈనాడు ముస్లిం సమాజం జరుపు కుంటున్న ఈదుల్ అజ్హా (బక్రీద్) పండుగకు ఇదే ప్రేరణ. అందు కని, పండుగ సంద ర్భంగా చేసే ప్రతి ఆదరణలో త్యాగ ధనులైన హ్రజత్ ఇబ్రాహీం,ఇస్మా యీల్ గార్ల స్ఫూర్తి, ముహమ్మద్ ప్రవక్త వారి సాంప్రదాయం తొణి కిసలాడాలి.దైవప్రస న్నత కోసం, ఇహ వర సాఫల్యం కోసం వారు ఎలాంటి పరీక్షలు ఎదుర్కొన్నారో. ఎంతటి సహన స్థయిర్యాలు కనబరిచారో మనం కూడా అలాంటి ప్రయత్నం చెయ్యాలి. సచ్చీలత, సదాచారం, త్యాగం, పరోపకారం లాంటి సుగుణాలను అలవరచుకోవాలి. మనోవాంఛల త్యాగం అన్నిటికన్నా ముఖ్యమైనది. ఇది నిస్సందేహంగా కష్టంతో కూడుకున్న కార్యమే. కాని, హ్రజత్ ఇబ్రాహీం, ఇస్మాయీల్ అలైహి వ సలాంలా త్యాగాలను స్మరించుకుంటే ఏమాత్రం కష్టంకాదు. మనం కూడా పరీక్షలు, కష్టాలు, త్యాగాల కఠిన మయిన, దశలను దాటవలసి ఉంది. ఈ మార్గంలో చేసే ఏ కషి అయినా, ఏ త్యాగమయినా వృథా పోదు. చరిత్రే దీనికి సాక్ష్యం. దైవం అందరికీ పవిత్ర మక్కా సందర్శన

**-(హజ్ )భాగ్యం ప్రసాదించాలని కోరుకుందాం.**

**ముఫ్తి మహమ్మద్ ఘియాస్ మొహియుద్దీన్**
**అధ్యక్షులు మజ్లిస్ తహఫుజ్ ఖత్మే నబువ్వత్ ట్రస్ట్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా**



# పైడిమడుగు గ్రామంలో "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమం

**-సేంద్రియ వ్యవసాయం, పంట మార్పిడి పై రైతులకు అవగాహన**

**చురకలు ప్రతినిధి కోరుట్ల,మే 23 :** తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ శాఖ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యం లో "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమాన్ని కోరుట్ల మండలం పైడి మడుగు గ్రామరైతు వేదికలో శనివారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రైతులకు ఆధునిక సాగు విధానాలు, సేంద్రియ వ్యవసాయం,పంటల ఎంపిక తదితర అంశాలపై అవగాహన కల్పించారు. వ్యవసాయ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.బి.సౌజన్య




మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయం ప్రాముఖ్యతను వివరించారు.రైతులు యూరియా రసాయన ఎరువుల విని యోగాన్ని తగ్గించి ప్రత్యామ్నాయ పద్ధతులను అనుసరించాలని సూచిం చారు.మార్కెట్లో మంచి గిరాకీ ఉన్న వరి రకాలను సాగు చేయడం ద్వారా రైతులకు అధిక లాభాలు పొందే అవకాశం ఉంటుందని తెలిపారు.ఈ సందర్భంగా జేజీఎల్-1798, కెఎన్ ఎం-1638,బీపీటీ-5204, తెలంగాణ సోనా, హెచ్ఎంటీ, డబ్ల్యూజీఎల్-962, డబ్ల్యూజీఎల్-44 వంటి గిరాకీ ఉన్న వరి రకాలను సాగు చేయాలని రైతులకు సూచించారు. అలాగే వరిలో పంట అవశేషాలను తగుల బెట్టకుండా కలియదున్నడం ద్వారా భూమి సారాన్ని కాపాడు కోవచ్చని తెలిపారు.అభ్యుదయ రైతులు ఎం. జనార్ధన్, ఎస్. నర్సారెడ్డి మాట్లాడుతూ అపరాల సాగు, కోతులు అడవి పందుల నియంత్రణపై రైతులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను కోరారు. వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ) ఎ. రాఘవేంద్ర మాట్లాడుతూ పంట మార్పిడి విధానం వల్ల భూమి సారవంతం పెరుగుతుందని, రైతులు ఒకే పంటపై ఆధారపడకుండా పంటల మార్పిడి పాటించాలని సూచించారు. గ్రామసర్పంచ్ బి.భూమేష్ మాట్లాడుతూ రైతులు పూర్తిగా కాకపోయినా కొంత భాగంలో అయినా సేంద్రియ పద్ధతుల్లో పంటలు సాగు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రైతులు, విద్యార్థులు, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# నిరాశ్రయులకు అన్నదానం

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ మే 23 :** కరోనా కారణంగా వారం రోజుల వ్యవధిలో ఇద్దరు కుమారులను కోల్పోయిన గోదావరిఖని మార్కండేయ కాలనీకి చెందిన రామిళ్ల రామలింగం-మంగళ దంపతులు గత ఐదు సంవత్సరాలుగా



వారి జ్ఞాపకార్థం సమాజహిత కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. శనివారం తమ కుమారుడు రామిళ్ల శైలేంద్రకుమార్ ఐదవ వర్ధంతి సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి స్థానిక ఫైవ్ ఇంక్లైన్ ఏరియాలోని అమ్మ పరివార్ ఆశ్రమంలో నిరాశ్రయులకు అన్నదానం చేసారు. పండ్లు, స్వీట్లు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తీవ్ర విషాదాన్ని తట్టుకొని సేవా కార్యక్రమాలు చేపడుతున్న రామిళ్ల దంపతుల సేవాభావం అభినందనీయమన్నారు. సమాజంలోని దాతలు కూడా వీరిని ఆదర్శంగా తీసుకొని నిరాశ్రయులను ఆదుకోవడానికి ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామిళ్ల కుటుంబ సభ్యులు శైలజ, వైష్ణవి, వణుష్క, రాజేంద్రకుమార్, జ్యోతి, విశ్వజిత్, నిత్యసాయి, మహేంద్ర కుమార్, సుప్రియ, కృతిక్, రవీంద్రకుమార్, గురుపాదం, మిత్రులు మేజిక్ రాజా, మేజిక్ హరి, చంద్రపాల్, ఆశ్రమ నిర్వాహకులు నాగరాజు, కరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలను పరిశీలించిన ఏఓ



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మే (23) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల పరిధిలోని అయా గ్రామలలో ఎరువుల విక్రయ కేంద్రాలను మండల వ్యవసాయ అధికారి అకు రాజ్ కుమార్ శనివారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు.ఎరువుల నిల్వలు,అమ్మకాల రికార్డులు, స్టాక్ రిజిస్టర్, రైతులకు ఎరువుల పంపిణీ విధానాన్ని పరిశీలించారు.అనతరం వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు మాత్రమే ఎరువులు విక్రయించాలని, ఎలాంటి అక్రమ నిల్వలు లేదా అధిక ధరలకు అమ్మకాలు చేయరాదని డీలర్లకు సూచించారు.రైతులకు అవసరానికి అనుగుణంగా మాత్రమే ఎరువులు అందించాలని, ప్రతి అమ్మకాన్ని తప్పనిసరిగా రికార్డుల్లో నమోదు చేయాలని ఆదేశించారు.ఎరువుల దుకాణాల్లో సరైన బోర్డులు ప్రదర్శించడంతో పాటు స్టాక్ వివరాలను ఎప్పటికప్పుడు నవీకరించాలని తెలిపారు.ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటించని పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ తనిఖీల ద్వారా రైతులకు నాణ్యమైన ఎరువులు సమయానికి అందేలా చర్యలు తీసుకుంటు న్నామని మండల వ్యవసాయ అధికారి రాజ్ కుమార్ తెలిపారు.ఈకార్యక్రమంలో సిబ్బంది, డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## బాధితునికి మండల బిఆర్ఎస్ నాయకుల పరామర్శ



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మే 23 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం మొక్కట్రావుపేటకు చెందిన బిఆర్ఎస్ నాయకుడు కొప్పుల ప్రసాద్ గత వారం క్రితం స్వంతపనిమీద కరీంనగర్ వెళ్ళి తిరిగి వస్తున్న క్రమంలో కటికెనపెల్లి తీవ్రమైన గాలి వీచి ఒక్కసారిగా రోడ్డు పక్కనే ఉన్న సన్నపు వైరు గొంతు బాగంలో తాకి గాయం కావడంతో ఆసుపత్రికి వెళ్లగా 30 కుట్లుపడి చికిత్సఅనంతరం ఇంటికిరాగాశనివారంవెల్గటూర్ మండల బిఆర్ఎస్ నాయకులు పరామర్శించి, ఆరోగ్య పరిస్థితి ని తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీచైర్మన్ పత్తిపాక వెంకటేష్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు చల్లూరి రాంచందర్, సీనియర్ నాయకులు జూపాక కుమార్, మూగల సత్యం, కొప్పుల సురేష్,యాగండ్ల మల్లేష్, మాల్యాల అంజి నాయకులు పాల్గొన్నారు.

## మండల కాంగ్రెస్ అధ్యక్ష పదవి ఎంపిక పార్టీ అంతర్గత విషయం

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మే 23 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి పూర్తిగా మా పార్టీ అంతర్గత వ్యవహారమని ఈ అంశాన్ని రాజకీయంగా ఎద్దేవా చేస్తే సహించబోమని కాంగ్రెస్ నేతలు హెచ్చరించారు. కొంతమంది పని గట్టుకొని సామాజిక మాధ్యమాల్లో వ్యంగ్యాస్త్రాలతో పోస్టులు పెడుతున్నారని ఇలా మరోసారి పునరావృతమైతే సాహించేదిలేదని జిల్లా యువ జన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గండ్ర శ్రీకాంత్ రావు హెచ్చరించారు.గత ప్రభుత్వంలో పదేళ్ల కాలంపాటు ఎన్నో అక్రమ అరెస్టులు,నిర్బంధాలు తట్టుకొని నిలిచి గెలిచామని, కాంగ్రెస్ పార్టీకి విమర్శలు కొత్త కాదని దేనికైనా ఒక హద్దు ఉంటుందని హద్దుమీరితే ఊరుకోమన్నారు. వెల్గటూర్ మండలంలో కాంగ్రెస్ పార్టీ ఐక్యతగా ముందుకు సాగుతుందని, ప్రతి పార్టీలో చిన్నపాటి అలకలు కార్యకర్తల్లో ఉండడం సహజమని, వీటిని అధగమించి జగిత్యాల జిల్లా లోనే వెల్గటూర్ మండల కాంగ్రెస్ పార్టీని అత్యుత్తమంగా తీర్చిదిద్దు తామని తెలిపారు.



# బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే కఠిన చర్యలు తప్పవు

**-జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే**
**-రోడ్డు ప్రమాదాల నివారణకే డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు**
**-మద్యం సేవించి వాహనాలు నడుపుతే జరిమానాలు, జైలు శిక్షలు తప్పవు**



**చురకలు ప్రతినిధి,ఎల్లారెడ్డిపేట మే 23 :** ప్రజాశాంతి భద్రతలు,రోడ్డు ప్రమాదాల నివారణయే లక్ష్యంగా జిల్లా వ్యాప్తంగా బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం,మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి చర్యలపై పోలీస్‌శాఖ కఠినంగా వ్యవహరిస్తోందని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే ప్రాంతాలపై నిరంతరం నిఘా ఉంచుతున్నామని, అందులో భాగంగానే ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.ప్రత్యేకంగా రాత్రి సమయాల్లో లైటింగ్ తక్కువగా ఉండే ప్రాంతాలను గుర్తించి అక్కడ మరింత సమర్థవంతం గా పెట్రోలింగ్ నిర్వహిస్తున్నామని తెలిపారు.బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం చట్టరీత్యా నేరమని,ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.రోడ్డు ప్రమాదాల నివారణకు జిల్లా పరిధిలో ప్రతి రోజుల వాహనాల తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించడం జరుగుతుదనిమద్యం సేవించి వాహనం నడిపి ప్రమాదాలకు కారణమైన వారిపై కేసులు నమోదు చేయడంతో పాటుగా కఠిన చర్యలు తీసుకుంటామని సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ పట్టుబడిన వ్యక్తుల యొక్క డ్రైవింగ్ లైసెన్స్ తీసుకొని ఆ యొక్క లైసెన్స్ రద్దుకు సంబంధిత రవాణా శాఖ అధికారులకు సిఫారసు చేయడం జరుగుతుందని తెలిపారు.

## 25 కే.వి.ఏ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ను
# ప్రారంభించిన సెస్ డైరెక్టర్ వరుస కృష్ణహరి

**-లో వోల్టేజ్ సమస్య తీర్చడానికే 25 కే వి ఏ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు**
**-ఎన్‌పిడిసిఎల్ ఏ ఈ పృథ్వీధర్ గౌడ్**



**చురకలు ప్రతినిధి,ఎల్లారెడ్డిపేట మే 23 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రం లోని రెండవ బైపాస్‌లో లోల్టేజ్ సమస్య తో గత కొంతకాలంగా సతమతమవు తున్న విద్యుత్తు వినియోగదారుల సమస్య 25 కే.వి.ఏవిద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుతో తీరినట్లేనని ఎన్పీడీసీఎల్ ఏఈ పృథ్వీధర్ గౌడ్ అన్నారు.బైపాస్ రోడ్‌లోని మున్నూరు కాపు సంఘం భవనం వద్ద 25 కేవిఏ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ను శనివారం సెస్ డైరెక్టర్ వరుస కృష్ణహరి టెంకాయకొట్టి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎన్పీడీసీఎల్ ఏఈ పృథ్వీధర్ గౌడ్ మాట్లాడుతూసంస్థకు యూనిఫామ్ లైన్ చార్జి సర్వీస్ కింద మున్నూరుకాపు సంఘం తరపున 16 వేల రూపాయలు చెల్లించినందున 25 కే.వి.ఏ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్నుతో పాటు త్రీఫేస్ మీటర్ బిగించి 11 విద్యుత్తు స్తంభాలతో పాటు లైన్ వేయడం జరిగిందన్నారు.దీంతో రెండవ బైపాస్‌లోని విద్యుత్ వినియోగదారులకు ఇక లోవోల్టేజీ సమస్య తీరినట్లేనని అని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి పేట సింగిల్‌విండోఅధ్యక్షులు గుండారం కృష్ణారెడ్డి మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షులు మేడిశెట్టి శ్రీనివాస్ జిల్లా ప్రచార కమిటీ కార్యదర్శి బండారి బాల్రెడ్డి మండల కమిటీ ప్రతినిధులు సిరిపురం మహేందర్ చకినాల నారాయణ సిరిపురం రాజిరెడ్డి జవాజి లింగం ఉప్పుల రవి బాద రమేష్, వడ్నాల రాజు మేగి నరసయ్య నాయకులు పిల్లి కిషన్ ఎన్‌పిడిసిఎల్ లైన్మెన్ లక్ష్మీరాజ్యం అసిస్టెంట్ హెల్పర్లు వెంకటేష్ దాసుతదితరులు పాల్గొన్నారు.

# పంచమ వేదంగా కీర్తించబడుతున్న మహా భారతం

**-శ్రీకృష్ణుడు తన సుదర్శన చక్రంతో 101 తప్పు కు శిశుపాలుడిని వధించాడు**
**-పరమాత్మున్ని తిట్టిన మోక్షం ఇస్తాడు**
**-గురుసేవ చేసిన వారికి బ్రహ్మ లోకంలో స్థానం ఉంటుంది**
**-బ్రహ్మశ్రీ డాక్టర్ గర్రెపల్లి మహేశ్వర శర్మ**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మే 23 :** పంచమ వేదంగా కీర్తించబడు తున్న మహాభారతాన్ని వేదవ్యాసుడు రచించాడు.ఇందులోని అన్ని పాత్రలు పరిశీలిస్తే నేటికీ ఏదోక రూపంలో కనిపిస్తాయని పెద్దల నమ్మకమని శ్రీ శృంగేరి శారదపీఠ ఆస్థాన పౌరాణికులు బ్రహ్మశ్రీ డాక్టర్ గర్రెపల్లి మహేశ్వర శర్మ అన్నారు.ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని సత్సంగ సదనం శ్రీశ్రీ శ్రీ సరస్వతీ గోవిందా రాజులచారి టేబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈనెల 20వ తేదీ నుండి 28వతేదీ వరకు శ్రీ మహాభారత జ్ఞాన యజ్ఞం నిర్వహించబడుతుంది. మహా భారతంలో పాండవులు, కౌరవులు,శ్రీ కృష్ణుడు మాత్రమే కాదు అనేక ముఖ్యమైన పాత్రలున్నాయి. శ్రీ విష్ణువు అవతారమైన కృష్ణుడుకి సంబంధించిన అనేక రహస్యాలు, కథలు మహాభారతంలో ఉన్నాయి. వీటి గురించి ప్రజలు తెలుసుకోవాలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వాటిలో ముఖ్యమైనది శ్రీ కృష్ణుడు, శిశు పాలుని మధ్య సంబంధం.అయితే ఈ కారణంగానే కాదు..శ్రీ కృష్ణుడు శిశు పాలుడు 100 తప్పులు చేసే వరకూ ఎందుకు క్షమించాడు అన్న మరొక సందేశం చాలా మందికి కలుగుతుంద న్నారు.శిశుపాలుడు శ్రీ కృష్ణుని మధ్య బావ బావమరిదిల సంబంధం ఉంది. శిశుపాలుడు ఛేది రాజ్య చక్రవర్తి ధర్మఘోషుని కుమారుడు. తల్లి వసుదేవుని సోదరి శ్రుతదేవి.అంటే శ్రీ కృష్ణుడి మేనత్త.శిశిపాలుడు పుట్టినప్పుడు చాలా వింతగా కనిపించాడు.ఆ సమ యంలో శిశుపాలుడికి మూడు కళ్ళు, నాలుగు చేతులు ఉన్నాయి.పుట్టిన శిశివు వికృత రూపాన్ని చూసి అందరూ ఆశ్చర్యపోయారు.శ్రీ కృష్ణుడు తన ఒడిలోకి తీసుకున్నాడు.వెంటనే ఆ చిన్నారి పెద్దగా ఏడవడం మొదలు పెట్టాడు.అంతేకాదు ఎక్కువగా ఉన్న చేతులు, కళ్లు విడిపోయి నేలపై పడ్డాయి. ఇదంతా చూసిన శ్రీకృష్ణుని మేనత్త తన మేనల్లుడైన కృష్ణుడు పాదాలపై పడి ఏడవసాగింది.తన కాళ్ల మీద పడిన మేనత్తను లేవదీసిన శ్రీ కృష్ణుడు ఎందుకు ఏడుస్తున్నావు అని అడిగాడు. అప్పుడు శ్రుతదేవి తనకు పుట్టే పిల్లవాడు రాక్షస ప్రవృత్తితో ఉంటాడని.. ఎవరి ఒడిలోకి చేరిన తర్వాత అతని అదనపు అవయవాలు పడిపోతాయో..ఆ వ్యక్తి చేతిలో తన కుమారుడి మరణం రాసి ఉందని జ్యోతిష్యులు చెప్పారని కృష్ణుడికి చెప్పింది.అంతేకాదు ఓ కృష్ణా నీ సొంత బావను చంపి మేనత్తకు గర్భ శోకాన్ని ఎలా ఇస్తావు.కనుక నాకు ఒక మాట ఇవ్వు అంటూ కృష్ణుడిని అర్థించింది. అంతేకాదు శిశిపాలుడిని ఎల్లప్పుడూ రక్షిస్తానని..చంపే ఆలోచన చేయనని తనకు వాగ్దానం చేయమని మేనల్లుడైన శ్రీకృష్ణుడిని ప్రార్థించింది.యాగంలో శ్రీ కృష్ణుడు శిశుపాలుడి వంద తప్పులను క్షమించాడు.శిశుపాలుడు 101 సారి అవమానించినప్పుడు...శ్రీకృష్ణుడు తన సుదర్శన చక్రంతో శిశుపాలుడిని వధించాడని భక్తులకు కళ్ళకు కట్టినట్లు గా శ్రవణం చేశారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బ్రహ్మచారి లక్ష్మారెడ్డి హారతి ఇచ్చారు నిర్వాహకులు పాల్గొన్న భక్తి జనానికి తీర్థప్రసాదాలు వితరణ అన్న ప్రసాద వితరణ చేశారు,శ్రీ మహాభారత జ్ఞాన యజ్ఞంలో తదితర గ్రామాల నుంచి భక్తులు పాల్గొన్నారు.

# కాళేశ్వరంలో వడదెబ్బకు వ్యక్తి మృతి



**చురకలు ప్రతినిధి,జయశంకర్ భూపాలపల్లి, మే 23 :** కాళేశ్వరంలో జరుగుతున్న సరస్వతి అంత్య పుష్కరాల్లో వడదెబ్బతో గుర్తుతెలియని వ్యక్తి మృతిచెందాడని పోలీసులు తెలిపారు.ఇప్పల బోర్ వద్ద అపస్మారక స్థితిలో పడి ఉండగా స్థానికులు 108కు సమాచారం ఇచ్చారన్నారు.వైద్యులు వచ్చి పరీక్షించ గా అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించారని తెలిపారు.మృతుడి వివరాలు తెలిసిన వారు 8712658115 నంబర్ను సంప్రదించాలని పోలీసులు కోరారు.

# కాంగ్రెస్ కార్యకర్తల కుటుంబానికి అండగా ఉంటా


**-కాంగ్రెస్ నేత వొడితల ప్రణవ్**



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ మే 23 :** కాంగ్రెస్‌పార్టీ కోసం నిరంతరం పనిచేస్తున్న కార్యకర్తలను సొంత కుటుంబ సభ్యులుగా భావిస్తానని,వారికి ఎల్లవేళలా అండగా ఉంటానని కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్ అన్నారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన జమ్మికుంట పట్టణానికి చెందిన మహమ్మద్ సలీం పాషా కుటుంబానికి యాభై వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ప్రణవ్ జమ్మికుంట కాంగ్రెస్ ప్రజా ప్రతి నిధుల ద్వారా అందజేశారు. సలీం పాషా మరణం బాధాకరమని,మంచి కార్య కర్తను కోల్పోయామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు,సీనియర్ నాయకులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# జీలుగతో అధిక దిగుబడులు

**-జీలుగ రాయితీని సద్వినియోగం చేసుకోండి**
**-పిఎసిఎస్ చైర్మన్ ఎడవెల్లి కొండల్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ మే 23 :** ప్రభుత్వం రాయితీపై అందించే జీలుగ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని హుజురాబాద్ పిఎసిఎస్ చైర్మన్ ఎడవెల్లి కొండల్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని డీసీఎంఎస్ కార్యాలయంలో శనివారం రైతులకు వ్యవసాయ శాఖ అధికారి భూమ్ రెడ్డి తో కలసి జీలుగ విత్తనాలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. జీలుగ విత్తనాలను పంట పొలంలో వేసుకుని 45 రోజుల తర్వాత కలియ దున్నడం వల్ల పంట దిగుబడి పెరగడంతో పాటు భూమి సారవంతంగా మారుతుందన్నారు. మండల వ్యవసాయ అధికారి భూమ్ రెడ్డి మాట్లాడుతూ... ప్రతి రైతుకు 30 కిలోల జీలుగ విత్తనాలను రాయితీపై పంపిణీ చేస్తున్నామని తెలిపారు. మండలానికి 250 క్వింటాళ్లు కేటాయించారని, 30 కేజీల బస్తా ధర రూ.2,452 గా నిర్ణయించారని, విత్తనాలు కావాల్సిన రైతులు పాసుపుస్తకం, ఆధార్‌కార్డు జిరాక్స్ కాపీలను తీసుకుని క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి పర్మిట్ పొందాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని, వ్యవసాయ విస్తరణ అధికారి అఖిల్, డీసీఎంఎస్ ఇంఛార్జి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణ, శారీరక దృఢత్వం పోలీస్ శాఖకు మూలాధారం

**-వారాంతపు కవాతులో జిల్లా ఎస్పీ.జానకి షర్మిల**

**చురకలు ప్రతినిధి,నిర్మల్, మే, 23** : ఈ రోజు నిర్మల్ జిల్లా పోలీస్ ఏఆర్ హెడ్ క్వార్టర్స్ నందు జిల్లాలోని సివిల్, ఆర్మ్ రిజర్వ్ పోలీస్,సిబ్బందికి వారాంతపు కవాతు ఎస్పీ ఆదేశాను సారం నిర్వహించడం జరిగింది. సిబ్బంది ప్రదర్శించిన ఆయుధ కవాతు, స్క్వాడ్ డ్రిల్ ప్రదర్శనని ఎస్పీ పరిశీలించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వారాంతపు కవాతు వల్ల సిబ్బందికి శారీరక దృఢత్వంతో పాటు, ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి బాగా ఉపయోగపడుతుందని,సమయం దొరికినప్పుడు సిబ్బంది అధికారులు వ్యాయామం చేయడం అనేది చాలా



ముఖ్యం అని,మంచి శక్తి సామర్థ్యాలతో ఎలాంటి అనారోగ్యానికి గురికాకుండా విధులు నిర్వహించడానికి మంచి అవకాశం ఉంటుంది.శారీరక దృఢత్వం ను అనునిత్యం కాపాడుకోవాలన్నారు. పోలీసులు మంచి జీవన విధానాన్ని అవలంబించాలన్నారు. క్రమశిక్షణతో డ్యూటీలను నిర్వర్తించాలని జిల్లాకు, తెలంగాణ పోలీస్ శాఖకి మంచిపేరు తీసుకురావాలన్నారు.సిబ్బందికి చేయవలసిన విధులు,చేయకూడని పనుల గురించి పలు సూచనలు చేయడం జరిగింది.ఏదైనా వ్యక్తి గత సమస్యలు ఉన్న,డ్యూటీల వద్ద సమస్య ఉన్న,ఆరోగ్య సమస్య ఉన్న ఉన్నతాధి కారుల దృష్టికి తీసుకురావలన్నారు. చెడు వ్యసనాలకు,చెడు స్నేహాలకు అలవాటు పడి,విధులలో నిర్లక్ష్యం వహించి పోలీస్ శాఖ ప్రతిష్టకి భంగం కలిగించే విధంగా ప్రవర్తించరాదని హెచ్చరించారు.క్రమం తప్పకుండా ఆరోగ్య పరిరక్షణ చేయించుకోవాల న్నారు.వ్యాయామాన్ని నిత్య జీవితంలో భాగం చేసుకోవాల న్నారు.మరియు సమయం దొరికిన ప్పుడు కుటుంబ సభ్యులతో ఉల్లాసంగా గడపాలని, క్రమ శిక్షణతో కూడిన విధులు నిర్వహించా లని తెలిపారు.ఈ పరేడ్‌లో జిల్లా ఎస్పీ. జానకి షర్మిలతో పాటు,అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) ఉపేందర్ రెడ్డి, నిర్మల్ డిఎస్పీ శ్రీనివాస్ ఇన్స్పెక్టర్లు గోవర్ధన్ రెడ్డి,కృష్ణ, సమ్మయ్య, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు రామ్ నిరంజన్ రావ్, శేఖర్,ఎస్ఐలు, ఆర్. ఎస్.ఐలు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## యువత నైపుణ్యాలు పెంచుకుని

# ఉద్యోగ అవకాశాలు అందిపుచ్చుకోవాలి

**-అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు**

**చురకలు ప్రతినిధి,నిర్మల్, మే, 23** : ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా యువజన,క్రీడలశాఖ ఆధ్వర్యంలో శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉద్యోగ సాధన పై ప్రత్యేక కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ బి.వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడుతూ,రాష్ట్రంలో యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ఉద్యోగ




మేళాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ తమలోని నైపుణ్యాలను పెంపొందించుకుని,లభించే ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసు కోవాలని పిలుపునిచ్చారు.పట్టణంలో నిర్వహించిన మెగా ఉద్యోగ మేళాలో ఉద్యోగాలకు ఎంపికైన 40మంది అభ్యర్థులకు జిల్లా అదనపు కలెక్టర్ చేతుల మీదుగా నియామక ధ్రువీకరణ పత్రాలను అందజేశారు.జాతీయ స్థాయి యువ దినోత్సవాల్లో పాల్గొన్న 'పాటే మా ప్రాణం' సంగీత అకాడమీ కళాకారులను, జిల్లా నుండి జాతీయ స్థాయి పోటీలకు ప్రాతినిధ్యం వహించిన క్రీడాకారులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు.చిత్రలేఖనం, ఉపన్యాస పోటీల విజేతలకు,సాంస్కృ తిక ప్రదర్శనల్లో ప్రతిభ చాటిన చిన్నారు లకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడల అధికారి శ్రీకాంత్‌రెడ్డి,ఉపాధి కల్పన అధికారి విజయలక్ష్మి,పరిశ్రమల శాఖ ఏడీ నరసింహారెడ్డి,ఐటీఐ ప్రిన్సిపల్ కృష్ణమూర్తి,ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ



**చురకలు విలేఖరి వీణవంక మే 23** : వీణవంక మండల పరిధిలోని దేశాయి పల్లి గ్రామంలో వేసవి ఎండల తాపానికి కొంత ఉపశమనం కలిగించే ప్రయత్నం గా స్థానిక సర్పంచ్ యాసర్ల శ్రీనివాస్ ఉపాధిహామీ కూలీలకు తన సొంత ఖర్చుల తో మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు.ఎండల తీవ్రత రోజురోజుకీ పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు మధ్యాహ్నం 12నుండి సాయంత్రం 4గంటలవరకు ఇళ్ళ నుండి బయటకు రాకుండా తగుజాగ్రత్తలు తీసుకోవాలని పలుసూచనలు చేశారు.

## ఈద్గాలో ఏర్పాట్లను పర్యవేక్షించిన పరిశీలించిన కలెక్టర్,సి.పి,ఎంఐఎం నేతలు



**చురకలు విలేఖరి, కరీంనగర్, మే 23** : కరీంనగర్ నగరంలోని ప్రముఖ రేకుర్తి సాలెహ్ నగర్లోని ఈదుల్ అజ్హా బక్రీద్ పండుగ ఏర్పాట్ల నిమిత్తం ఈద్గాను సందర్శించిన జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, ఆర్డిఓ మహేశ్వర్ రూరల్ ఏసిపి విజయ్ కుమార్ కొత్తపల్లి సీఐ కోటేశ్వర్ ఎస్సై సామా మూర్తి తహసిల్దార్ లక్ష్మి లతోపాటు ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, ఎంఐఎం పార్టీ కార్పొరేటర్లు ఇబ్రహీం బియబాని, మాజీద్ హుస్సేన్,ఎస్సార్ డెకోరేటర్‌యజమాని రిజ్వాన్ తదితరులు హాజరయ్యారు. బక్రీద్ సందర్భంగా వేసవికాలం దృష్ట్యా ఈద్గాలో చేయాల్సిన ఏర్పాట్లపై గులాం అహ్మద్ హుస్సేన్ గారు జిల్లా కలెక్టర్‌కు,సిపికి పలు సలహాలు సూచనలు చేశారు.

# ఇండ్ల గణనను పకడ్బందీగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**చురకలు ప్రతినిధి,జయశంకర్ భూపాలపల్లి, మే 23** : జనగణన సర్వేలో భాగంగా జరుగుతున్న ఇండ్ల గణనను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.శనివారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఐడిఓసీ కార్యాలయం నుండి ఆర్డీఓలు, తహసిల్దార్లు, ఎంపీడీవోలతో జనగణన, బల్క్ ల్యాండ్ ఇష్యూస్, సాదా బైనామా, భూభారతి, ధాన్యం కొనుగోలు తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ఒకే చోట ఉండి సర్వే చేయడం కాకుండా కచ్చిత సమాచారం సేకరణకు ప్రతి ఇల్లు క్షుణ్ణంగా సర్వే చేయాలని ఆదేశించారు. 33 కాలాలతో కూడిన సర్వేలో కొన్ని చోట్ల తప్పులు దొర్లితే ఎన్యూమరేటర్లు, సూపర్ వైజర్లు లాగిన్ ఓపెన్ చేసి డాటా ను ఫోటోలు తీసుకుని తిరిగి తప్పులు లేకుండా ఎంట్రీ చేయాలని తెలిపారు. జిల్లాలో బల్క్ ల్యాండ్



సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లాల పర్యటన సందర్భంగా పరిష్కరించిన భూములకు అర్హులైన లబ్ధిదారులకు పట్టాలు అందచేస్తారని తెలిపారు. సాదా బైనమా, భూభారతి దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేసి ఆన్లైన్ లో నమోదులు చేయాలని సూచించారు. ధాన్యం కొనుగోళ్లపై పై తహసిల్దార్లు దృష్టి సారించాలని కొనుగోలు కేంద్రాలను పరిశీలించి ధాన్యాన్ని వెంట వెంటనే మిల్లులకు తరలించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద లారీల కొరత లేకుండా తహసిల్దార్లు పర్యావరణ చేయాలని ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, భూపాలపల్లి, కాటారం ఆర్డిఓ లు, అన్ని మండలాల తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# పెళ్లి రోజున మహోన్నత నిర్ణయం

**- మరణానంతరం నేత్ర, అవయవ దానానికి దంపతుల అంగీకారం**

**- సమాజానికి ఆదర్శంగా నిలిచిన కమాన్పూర్ వార్డ్ సభ్యులు మౌనిక అనిల్ దంపతులు**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 23** : పెళ్లి రోజు వేడుకలను కేవలం ఆనందాలకు మాత్రమే పరి మితం చేయకుండా,సమాజానికి ఉపయోగపడే విధంగా జరుపుకోవాలని సంకల్పించిన 5వార్డ్ సభ్యులు దంపతులు స్ఫూర్తిదాయక నిర్ణయం తీసుకున్నారు. కమనపూర్ గ్రామం 5 వార్డ్ మెంబెర్ మౌనిక -అనిల్ దంపతులు తమ మరణానంతరం నేత్రాలు,అవయవాలు దానం చేస్తామని ప్రకటించి పలువురి ప్రశంసలు అందుకున్నారు.ఈరోజు వారి నివాసం లో నిర్వహించిన కార్యక్రమంలో నేత్ర,



అవయవ దానానికి సంబంధించిన అంగీకార పత్రాలపై సంతకాలు చేసి సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి కి అందజేశారు.ఈ సందర్భం గా గ్రామసర్పంచ్ రంగు సత్యనారా యణ గౌడ్ చేతుల మీదుగా అభినందన పత్రం అందించారు.కమన్‌పూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు సాన రామకృష్ణ రెడ్డి, కార్యదర్శి నల్లవెల్లి శంకర్, కోశాధి కారి డా విజయ్ కుమార్ సతీష్ చాట్ల దంపతులను శాలువాతో సత్కరించి నారు.ఈ సందర్భంగా సర్పంచ్ రంగు సత్యనారాయణ గారు మాట్లాడుతూ... "మరణానంతరం కూడా పలువురికి కొత్త జీవితం అందించాలనే ఆలోచన గొప్ప మానవతా దృక్పథానికి నిదర్శనం. ఇలాంటి నిర్ణయాలు మరెందరికో ప్రేరణగా నిలుస్తాయి" అని అన్నారు. సదాశయ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి , సదాశాయ గౌరవ అధ్యక్షులు కమన్పూర్ మాట్లాడుతూ... సామాజిక సేవలోనూ ముందుండే మౌనిక దంపతులు, తమ పెళ్లి రోజున అవయవ దానం ప్రకటించడం అభినందనీయమన్నారు. సమాజ హితం కోసం ముందుకు వచ్చే ఇలాంటి కుటుంబాలు యువతకు ఆదర్శమని కొనియాడారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ బొజ్జ రాజసాగర్ జంగపల్లి సతీష్ చాట్ల గట్టయ్య జంగపల్లి చిన్న శ్రీనివాస్ దంపతుల కుమ తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్ కాంగ్రెస్లో..నామినేటెడ్ వార్..!

**-కవ్వంపల్లి పై గళమెత్తిన యువనేత తిప్పారపు సంపత్**



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ మే 23 :** హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీలో నామినేటెడ్‌వార్ కొనసాగుతోంది.కాంగ్రెస్ పార్టీలో పనిచేసే నేతలకు పదవులు రావడంలేదని, ఇతర పార్టీలో నుంచి చేరిన వారికి పదవులు కట్టబెడుతున్నారని దీని వెనుక మానకొండూరు ఎమ్మెల్యే,పీసీసీ ఎస్సీ విభాగం అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ హస్తం ఉందని ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకుడు తిప్పారపు సంపత్ శనివారం స్థానిక విలేకరుల సమావేశంలో తీవ్రంగా ఆరోపించారు.కవ్వంపల్లిని బాధ్యతల నుండి తప్పించాలని కూడా సంపత్ డిమాండ్ చేశారు.మొదటినుండి పార్టీ కోసం కష్టపడుతున్న వారికి పదవులు రావడంలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.అయితే తిప్పారపు సంపత్ ఆరోపణలను స్థానిక నాయకుడు టేకుల శ్రవణ్ తీవ్రంగా ఖండించారు. తిప్పారపు సంపత్ ను పార్టీ నుండి సస్పెండ్ చేయాలంటూ ఆయన డిమాండ్ చేశారు. దీంతో ఇరు వర్గాల మధ్య విమర్శలు ప్రతి విమర్శల జోరు కొనసాగుతోంది.అయితే ఈ విషయంలో నియోజకవర్గ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఎలాంటి చర్యలు తీసుకుంటారు అన్నది రాజకీయ వర్గాల్లో ఆసక్తిగా మారింది.ఇదిలా ఉంటే పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్‌కు వ్యతిరేకంగా ఓచానల్లో వరుస కథనాలు రావడం,దీని వెనుక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హస్తం ఉందని ప్రచారం జరగడం,కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుని కేసు విషయంలో ప్రభుత్వ తీరు సరిగా లేదని పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్‌గౌడ్ అధిష్టానానికి నివేదించినట్టు ప్రచారం జరిగింది. కాంగ్రెస్ పార్టీలో చోటు చేసుకుంటున్నా పరిణామాలపై అందరి దృష్టి నెలకొంది.

# బీడీ కార్మికుల ఐక్య పోరాటాల ఫలితంగానే వేతనాల పెంపు

**-పెరిగిన వేతనాలను వెంటనే అమలు చేయాలి : సుతారి రాములు**



**చురకలు ప్రతినిధి కోరుట్ల, మే 23 :** బీడీ కార్మికుల ఐక్య పోరాటాల ఫలితంగానే వేతనాల పెంపు సాధ్యమైందని,ఈ నెల నుండి అమల్లోకి వచ్చిన పెరిగిన వేతనాలను బీడీ పరిశ్రమ యజమానులు వెంటనే అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్(ఏఐటీయూసీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుతారి రాములు డిమాండ్ చేశారు. శనివారం కోరుట్ల డివిజన్ కేంద్రంలోని సి. ప్రభాకర్ భవన్‌లో బీడీకార్మిక సంఘం ఏఐటీయూసీ జగిత్యాల జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సుతారి రాములు మాట్లాడుతూ, ఈ నెల 7వ తేదీన హైదరాబాద్‌లో బీడీ యజమానుల ప్రతినిధులు మరియు బీడీ కార్మిక సంఘాల నాయకుల మధ్య సుదీర్ఘ చర్చలు జరిగాయని తెలిపారు. ఈ చర్చల అనంతరం 1000 బీడీలు చుట్టినందుకు రూ.275.31 చెల్లించేందుకు ఒప్పందం కుదిరిందన్నారు. అలాగే బీడీ ప్యాకింగ్ వర్కర్లకు, నెలసరి ఉద్యోగులకు ఇతర సిబ్బందికి రూ.2200 వేతనాల పెంపు అమలు చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఈ ఒప్పందం ఈ నెల నుండి అమల్లోకి వచ్చి రెండు సంవత్సరాల పాటు కొనసాగుతుందని చెప్పారు. నాణ్యమైన తునికాకు సరఫరా చేయడం, కొత్తగా పనిచేసే బీడీ కార్మికులకు పీఎఫ్ నంబర్లు మంజూరు చేయడం వంటి అంశాలపై కూడా ఒప్పందం కుదిరిందన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 7 లక్షల మంది బీడీ కార్మికులకు ఈ వేతనాల పెంపు వర్తిస్తుందని తెలిపారు. పీఎఫ్, నాన్ పీఎఫ్ కార్మికులకు సమానంగా వేతనాలు చెల్లించాలని స్పష్టం చేశారు. కొత్త ఒప్పందాన్ని అమలు చేయని యజమానులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకునే అవకాశముందని హెచ్చరించారు ఈ సమావేశంలో బీడీ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు కొక్కుల శాంతక్క, ఉపాధ్యక్షులు అడ్వకేట్ చిన్న విశ్వనాథం, జిల్లా కోశాధికారి మహమ్మద్ ముక్రం, జిల్లా నాయకులు మునుగోరి హనుమంతు, వెన్న మహేష్,అందే వంశీకృష్ణ, మహమ్మద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## గత రెండు వేజ్ బార్డర్లో కార్మిక వర్గానికి జరిగిన ఆర్థిక నష్టాన్ని

# 12వ వేజ్ బోర్డు ద్వారా తీర్చే ప్రక్రియను జాతీయ కార్మిక సంఘాలు చేపట్టాలి

**-టీబీజీకేఎస్ ఉపాధ్యక్షులు ఆయిలి శ్రీనివాస్**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 23 :** 11వ వేజ్ బోర్డు కాల పరిమితి ముగిసే టైం దగ్గర పడుతున్న 12వ వేజ్ బోర్డు ముసాయిదా ప్రతిపాదనలు కూడా సిద్ధం చేసి 12వ వేజ్ బోర్డు నియమించాలని కేంద్ర ప్రభుత్వాన్ని జాతీయ కార్మిక సంఘాలు ఇప్పటివరకు కోరకపోవడం సిగ్గుచేటని వకీల్ పల్లి గనిని సందర్శించిన సందర్భంగా కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ టీబీజీకేస్ ఉపాధ్యక్షులు ఆయిలి శ్రీనివాస్ అన్నారు.గత రెండు వేజ్ బోర్డులలో కార్మికులకు నష్టదాయకమైన పలు చర్యలకు జాతీయ కార్మిక సంఘాలు పాల్పడ్డాయని అండర్ గ్రౌండ్ అలవెన్స్ 12.5% శాతం నుండి 9 శాతానికి తగ్గించుకొని వేజ్బోర్డు స్టార్ట్ అయిన రోజుకే ఫ్రీజ్ చేసుకోవడం వల్ల అదే రకంగా ఇతర అలవెన్స్ లను కూడా ఫ్రిజ్ చేయడం వల్ల మరియు ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి పెన్షన్ సమీక్షించుకొని పెంచుకునే అవకాశం ఉన్న గత 28 సంవత్సరాలుగా ఒక సారి కూడా పెన్షన్ పెంచకుండా 3.84% అదనపు పెన్షన్ రికవరీకి ఒప్పుకోవడం మరియు పెన్షన్ లో ఎస్ డి ఏ ను మినహాయించడం వల్ల పెన్షన్ తగ్గిపోవడం జరిగిందని 30 సంవత్సరాల తర్వాత దిగిపోయే కార్మికునికి కూడా సిపిఆర్ఎంఎస్ పేరు మీద 40000 రికవరికి ఆమోదించడం ఇలా పలు చర్యల ద్వారా ప్రతి కార్మికునికి 4000 నుండి 8 వేల వరకు ప్రతి నెల నష్టం చేకూరే విధంగా గత. వేజ్ బోర్డుల లో ఒప్పందం చేసుకున్నాయని ప్రమోషన్లకు సంబంధించిన క్యాడర్ విషయాలలో కానీ వెల్ఫేర్ విషయాలలో కానీ జెసిసిలలో ఎటువంటి నిర్ణయాలు తీసుకోకపోవడం వల్ల కార్మికుల ప్రమోషన్ మరియు ఇతర ఆర్థిక ప్రయోజనాలు దెబ్బ తినడం జరిగిందని ఇకనైనా 12వ వేజ్ బోర్డులో కార్మికులకు ఆర్థిక నష్టం జరగకుండా 35% ఫిట్మెంట్ బెనిఫిట్ తో అలవెన్స్ ల ఫ్రీజ్ కాకుండా ఉండే విధంగా జాతీయ కార్మిక సంఘాలు అన్ని కలిసికట్టుగా కామన్ మినిమం ముసాయిదా పత్రాన్ని కోల్ ఇండియా యాజమాన్యానికి సమర్పించాలని అదే రకంగా ప్రమోషన్ పాలసీలు వెల్ఫేర్ అమ్యూనిటీస్ మరియు సొంత ఇంటి పథకం కూడా వేజ్ బోర్డులో ప్రస్తావించాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం బొగ్గు గని కార్మికుల పక్షాన జాతీయ కార్మిక సంఘాలను డిమాండ్ చేస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు హరి ప్రసాద్, వెంకటేష్ ,రవితేజ ,నరేష్, రాజు అరవింద్, రామ్ చరణ్ ,శ్రీనివాస్, గంగాధర్, రంజిత్ ,రమేష్, జీవన్, వినోద్ ,సంజీవ్, చాణక్య ,శ్రీధర్, అనిల్ ,అజయ్, కార్మికులు మరియు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దంపతుల ఆదర్శ నిర్ణయం..!

**-పెళ్లి రోజున నేత్ర, అవయవ దానానికి అంగీకారం**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ మే 23 :** సమాజానికి ఆదర్శంగా నిలిచే నిర్ణయం తీసుకుంటూ గోదావరిఖనికి చెందిన భద్రకాళి ఫ్లెక్సీ ప్రింటర్స్ అధినేత గంధం మల్లేశం - మంజుల దంపతులు తమ 35వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా మరణానంతరం నేత్రాలు, అవయవాలను దానం చేయాలని ప్రకటించారు.ఈ సందర్భంగా సదాశయ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షుడు, కమాన్‌పూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సానా రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో దంపతులను శాలువాతో సత్కరించి అభినందన పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సానా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని సమాజానికి సందేశమిచ్చేలా నేత్ర, అవయవ దానానికి ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఇలాంటి నిర్ణయాలు మరెందరికో స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు.కార్యక్రమంలో లింగమూర్తి, కే.ఎస్. వాసు, నల్లవెల్లి శంకర్,పందిళ్ల శ్యామ్‌సుందర్ పాల్గొని దంపతుల నిర్ణయాన్ని అభినందించారు.కార్యక్రమంలో దంపతుల కుమారుడు వినోద్‌కుమార్, కుమార్తె నవ్యశ్రీ పాల్గొన్నారు.

# ఆమె కళ్ళు సజీవం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 23 :** మరణించి ఇద్దరికీ చూపు ఇవ్వడం జరిగింది. వివరాలు కి వెళ్తే సదాశయ ఫౌండేషన్ ముఖ్య సలహాదారులు , సత్యసాయి సేవా సమితి 8వ కాలనీ కన్వీనర్. నూక రమేష్ తల్లి నూక ప్రేమలీల గారు అనారోగ్యంతో వారి నివాసం రాంపూర్ లో మరణం...నేత్రదానం చేసి ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన కుటుంబ సభ్యులు .. అభినందనలు తెలిపిన సదాశయ ఫౌండేషన్, లయన్స్ క్లబ్, సత్యసాయి సేవా సమితి ప్రతినిధులు...సదాశయ ఫౌండేషన్ ముఖ్య సలహాదారులు, సత్య సాయి సేవాసమితి 8వ కాలనీ కన్వీనర్ నూక రమేష్ తల్లి నూక ప్రేమలీల అనారోగ్యంతో వారి నివాసం హన్మకొండ జిల్లా, కాజీపేట మండలం, హన్మకొండ రాంపూర్ లో మరణించగా, రమేష్ నేత్రదానంపై కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించగా అంతా ఒప్పుకోగా , సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో , ఎల్ వి పి టెక్నీషియన్ లక్ష్మణ్ సహకారంతో కార్నియాలు సేకరించి హైద్రాబాద్ ఐ బ్యాంక్ పంపించడం జరిగింది. ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన కుమారులు, కోడండ్లు నూక రమేష్ - వాణి,..రాజేందర్ -నాగలక్ష్మి... రాం నర్సయ్య - సుజాత..వేణు -సబిత,.. కూతుర్లు అల్లుండ్లు.. గర్రెపల్లి జ్యోతి- శ్రీధర్.. పుల్లూరి అరుణ -రాజేందర్ మనుమలు మనుమరా0డ్లకు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి ప్రచార కార్యదర్శి వాసు గౌరవ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, కొండ సమ్మయ్య సెంటినరీ కాలనీ లయన్స్ క్లబ్ డైరెక్టర్ లయన్ వెంకట రమణారెడ్డి , మారుతి, పలు ప్రాంతాల సత్యసాయిసేవాసమితి ప్రతినిధులు అభినందనలు ధన్యవాదాలు తెలిపారు.

# బుగ్గ దేవస్థానంలో ఎండోమెంట్ అధికారుల మొద్దు నిద్ర....!

**-గర్భగుడిలో పూజలకు డుమ్మా...!**
**-ప్రైవేట్ పూజలకే అర్చక సిబ్బంది ప్రాధాన్యత**
**-దర్శనానికి వచ్చిన భక్తులు తీవ్ర ఆగ్రహం**



**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, మే 23 :** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీ బుగ్గ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో ఎండోమెంట్ అధికారులు మొద్దు నిద్ర పోతున్నారు. దేవస్థానానికి నియమితులైన కార్య నిర్వాహణాధికారి మొక్కుబడిగా విధులను నిర్వహించడంతో ఇక్కడ అర్చక సిబ్బంది ఆడిందే ఆట,పాడిందే పాటగా మారుతుంది.సమయపాలన ఏమాత్రం పాటించకుండా తన ఇష్టా రీతిన దేవస్థానంలో విధులకు హాజర వుతుండడం విమర్శలకు తావిస్తోంది .ఇందుకు శనివారం దేవ స్థానంలో అర్చక సిబ్బంది వెలగబెట్టిన ఘనకార్యం సజీవసాక్షంగా దర్పణమిస్తుంది. ఉదయం 6గంటల వరకు గర్భగుడిలో ప్రాతక్కాల పూజలను నిర్వహించాల్సి ఉన్నప్పటికీ,పూజా విధులకు ఎగనామం పెట్టి కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఒక ఉద్యోగి ఇంట్లో పూజా కార్యక్రమం నిర్వహిం చడం చూస్తే తమ విధులపట్ల కంటే డబ్బుల కోసం ప్రైవేటుపూజా కార్యక్రమాలకే ప్రాధాన్యతనిస్తున్నట్లు కళ్లకు కట్టినట్లు కనిపించింది. సదరు అర్చకుడు కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ప్రైవేటు పూజా కార్యక్రమాలు ముగించుకొని ఉదయం 11గంటలకు బుగ్గ దేవస్థానానికి వచ్చి విధుల్లో చేరడం పట్ల స్థానికులు,భక్తులు విస్మయానికి గురయ్యారు. వచ్చీ రాగానే దేవస్థానం వద్ద మరొక ప్రైవేటు పూజా కార్యక్రమం నిర్వహించారు తప్ప, గర్భగుడిలో శివలింగానికి అభిషేక పూజలు నిర్వహించలేదు. ఉదయం 6 గంటల నుండి 11 గంటల వరకు దేవస్థానానికి వచ్చిన భక్తులు, వీఐపీలు గర్భగుడిలో నేరుగా శివున్ని దర్శించు కుని వారే లింగాన్ని అలంకరించి పూజలు చేసుకోవాల్సిన దుస్థితి తలెత్తింది. ఈ తతంగం సర్వ సాధారణంగా జరుగుతున్నప్పటికీ ఎండోమెంట్ అధికారులు చోద్యం చూస్తూ వదిలేస్తున్నారు.ఇదే అలుసుగా తీసుకొని దేవస్థాన అర్చకులు గర్భగుడి లో జరిపించాల్సిన పూజలను పక్కన పెట్టి డబ్బుల కోసం ప్రైవేటు పూజలకే ప్రాధాన్యతనిస్తున్నారు.శనివారం దేవ స్థానానికి వచ్చిన భక్తులు,వీఐపీలు గర్భగుడిలో అర్చకులు లేకపోవడంతో తీవ్ర మనస్థాపానికి గురయ్యారు. ఎండోమెంట్ అధికారుల తీరు పై సీరియస్ అయ్యారు.ఎండోమెంట్ అధికారులు,దేవస్థాన అర్చకుల పనితీరుపై దేవాదాయ,ధర్మాదాయ శాఖ కమిషనర్ దృష్టికి తీసుకెళ్తా మంటూ స్పష్టం చేశారు.దేవదాయ,ధర్మాదాయ శాఖ కమిషనర్ బుగ్గ దేవస్థానంలో ఎండోమెంట్ అధికారుల పనితీరుతో పాటు అర్చకుని ప్రైవేటు పూజల వ్యవహారంపై సమగ్రంగా విచారణ జరిపించి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.



# శ్రీ మురళీ మెమోరియల్ క్రికెట్ అకాడమీ నూతన వేదికను ప్రారంభించనున్న ఎమ్మెల్యే

**చురకలు ప్రతినిధి, మంచిర్యాల,మే 23 :** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని రైల్వే స్టేషన్ ప్రాంతంలో శ్రీ మురళీ మెమోరియల్ క్రికెటర్ అకాడమీ నూతన వేదికను బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్ సోమవారం ప్రారంభించనున్నారు.గత సంవత్సరం కాలం నుండి ఈ అకాడమీని బెల్లంపల్లిలో నిర్వహిస్తున్నారు.అయితే ప్రస్తుత స్థలం ఇరుకుగా ఉండడంతో నూతన స్థలాన్ని ఎంపిక చేసుకొని ఈ అకాడమీలో శిక్షణ పొందే క్రీడాకారు లకు మంచి సౌకర్యాలను కల్పించడానికి నిర్వాహకులు నిర్ణయించారు. గతంలో నిర్వహించిన పాత స్థలంలో అనేక మంది క్రీడాకారు లకు శిక్షణ ఇచ్చిన అకాడమీ వారు వివిధ ప్రాంతాలలో జరిగే టోర్నమెంట్ల లో కూడా విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబరిచి ఈ ప్రాంతానికి పేరు తీసుకువచ్చేలా ప్రయత్నించారు. ప్రస్తుతం నూతనంగా



ఏర్పాటు చేస్తున్న అకాడమీ వేదిక చాలా విశాలంగా ఉండడంతో క్రీడాకారులు మంచి శిక్షణ పొందడానికి అవకాశం ఏర్పడింది. ఈ వేదికను ఎమ్మెల్యే ప్రారంభించే సమయంలో పట్టణంలోని పలువురు ప్రముఖులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటారని క్రికెట్ అకాడమీ నిర్వాహకులు అల్లం వెంకటేశ్వర్లు తెలిపారు.

## పర్యావరణ పరిరక్షణకు
# ప్రతి విద్యార్థి కృషి చేయాలి




**-కోరుట్ల జిల్లా పరిషత్ పాఠశాలలో అవగాహన కార్యక్రమం**

**చురకలు ప్రతినిధి కోరుట్ల, మే 23 :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జాతీయ హరితదళం పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఆధ్వర్యంలో పర్యావరణ అవగాహన కార్యక్రమం శనివారం పి.ఎం. శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోరుట్లలో నిర్వహించారు ప్రస్తుతం పాఠశాలలో కొనసాగుతున్న వేసవి శిబిరంలో పాల్గొంటున్న విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణపై ప్రత్యేక అవగాహన కల్పిం చారు.ఈ సందర్భంగా జాతీయ హరిత దళం జిల్లా కోఆర్డినేటర్ పర్యావరణ అంబాసిడర్ మచ్చ రాజశేఖర్ మాట్లాడు తూ పర్యావరణాన్ని కాపాడటంలో ప్రతి విద్యార్థి బాధ్యతగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పెరుగుతున్న వాయు కాలుష్యం కారణంగా ప్రజలు ఆస్తమా, ఊపిరితిత్తుల వ్యాధులతో బాధపడుతున్నారని జల కాలుష్యం వల్ల తాగునీటి సమస్య తీవ్రంగా మారుతోందని తెలిపారు. అడవుల నరికివేత కారణంగా వర్షపాతం తగ్గిపోతుండడం ఆందోళన కరమన్నారు. ప్లాస్టిక్ వినియోగం అధికమవడంతో భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయని పేర్కొంటూ, ప్రతి విద్యార్థి తమ ఇంటి పరిసరాల్లో కనీసం ఒక మొక్క నాటి దానిని సంరక్షించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణ అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి పౌరుడి కర్తవ్యమని తెలిపారు. మాజీ సైన్స్ అధికారి బాజోజి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు పుస్తకాలు, నోట్‌బుక్స్‌ను వృథా చేయకూడదని సూచించారు. పేపర్ తయారీకి చెట్లు అవసరమవుతున్నందున కాగితాన్ని చించివేయడం, వృథా చేయడం తగ్గించాలని తెలిపారు. చిన్న చిన్న అలవాట్ల మార్పుతోనే పర్యావరణాన్ని కాపాడగలమని విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు పర్యావరణ పరిరక్షణపై చిత్రలేఖనం, నాటక ప్రదర్శనలు నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు గంగాధర్ బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చందా నాగరాజు, రవూఫ్, కృష్ణమోహన్ రావు, కిష్టయ్య, యోగా టీచర్ కస్తూరి వేణుగోపాల్, ఆర్ట్ టీచర్ పిసుక వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# మరో ఇద్దరికి వెలుగైన హోంగార్డ్ శ్రీనివాస్

**- కన్నీళ్ల మధ్య నేత్రదానం**
**- నివాళులర్పించిన డీసీపీ, ఎసిపి, సీఐలు, హోంగార్డులు**
**- భార్య చేతుల మీదుగా అంతిమ వీడ్కోలు**





**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 23 :** పోలీస్‌డ్రెస్‌లో మూడు దశాబ్దాలపాటు ప్రజాసేవ చేసిన ఓ హోంగార్డ్...చివరికి తన మరణా నంతరం కూడా మరో ఇద్దరి జీవితాల్లో వెలుగు నింపాడు. ఇంటి ముందర విషాదం ముసురుకున్నా, కన్నీరే కళ్లల్లో నిండినా..."అతని చూపు మరో ఇద్దరిలో బతికుండాలి" అన్న కుటుంబ సభ్యుల నిర్ణయం అందరినీ కదిలించింది. పెద్దపల్లి జిల్లా గోదావరిఖని శ్రీనగర్ కాలనీలో శుక్రవారం రాత్రి చోటుచేసు కున్న ఈ ఘటన ప్రతి ఒక్కరి హృద యాన్ని తాకింది.గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో హోంగార్డ్‌గా పని చేస్తున్న బుట్టి శ్రీనివాస్ (51) అకాల మరణం చెందాడు.ఆ వార్త తెలిసిన క్షణం నుంచి ఇంటి వద్ద విషాదం అలుముకుంది.భార్య జ్యోతి, తల్లి లింగమ్మ గుండెలవిసేలా విలపించారు. తోటి హోంగార్డులు,కాలనీ ప్రజలు, బంధువులు ఇంటి వద్దకు చేరుకుని కన్నీటి నివాళులు అర్పించారు. అలాంటి క్లిష్ట సమయంలో మాజీ కానిస్టేబుల్, సదాశయ ఫౌండేషన్ జిల్లా సలహా దారుడు,మృతుని దగ్గరి బంధువు దేవి లక్ష్మీనర్సయ్య కుటుంబ సభ్యులకు నేత్రదానం గురించి అవగాహన కల్పించారు."శ్రీనివాస్ చూపుమరో ఇద్దరిలో బతికే ఉంటుంది"అన్న మాట భార్య,తల్లి మనసులను తాకింది.తీవ్ర దుఃఖంలో ఉన్నప్పటికీ వారు గొప్ప మనసుతో నేత్రదానానికి అంగీకరిం చారు. సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రచార కార్యదర్శి కే.ఎస్. వాసు ఆధ్వర్యంలో,ఐ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సహకారంతో కార్నియాలను సేకరించి హైదరాబాద్‌లోని ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్‌కు తరలించారు. మరణానంతరం కూడా ఇద్దరు అంధుల జీవితాల్లో వెలుగు నింపిన శ్రీనివాస్‌కు అక్కడున్న ప్రతి ఒక్కరూ నివాళు లర్పించారు.

**"మా శ్రీనివాస్ సేవలను ఎప్పటికీ మర్చిపోలేం.."**

శ్రీనివాస్ మృతదేహానికి డీసీపీ రాంరెడ్డి స్వయంగా నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ... 1996లో హోంగార్డ్‌గా చేరిన శ్రీనివాస్ గత 30 ఏళ్లుగా నిజాయితీతో, నిబద్ధతతో ప్రజా సేవలో పనిచేశారని గుర్తు చేశారు. ఆయన మరణం పోలీస్ శాఖకు తీరని లోటని అన్నారు. పోలీస్ శాఖ తరపున కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఏసీపీ రమేష్, సీఐలు ఇంద్రసేనా రెడ్డి, కృష్ణ, హోంగార్డ్ ఆర్ఐ పెద్దన్న, ఎంటీవో మల్లేశం, తోటి హోంగార్డులు కుటుంబాన్ని పరామర్శించారు. శ్రీనివాస్ సేవలను స్మరించుకుంటూ గౌరవ వందనం సమర్పించారు.

**భర్తకు భార్యే అగ్గిపట్టిన వేళ...**

ఈ ఘటనలో ప్రతి ఒక్కరినీ కంటతడి పెట్టించింది మాత్రం చివరి ఘట్టం. ప్రేమించి పెళ్లి చేసుకున్న భర్త మృతదేహం ముందు జ్యోతి విలపించిన తీరు అక్కడున్నవారి హృదయాలను కదిలించింది. "నన్ను చదివించి లెక్చరర్ చేశాడు... నా జీవితాన్ని నిలబెట్టాడు..." అంటూ ఆమె రోదించిన మాటలు వినగానే చాలామంది కన్నీళ్లు ఆపుకోలేకపోయారు. శవయాత్రలో భర్తకు అగ్గిపట్టుకొని భార్య జ్యోతి ముందుకు నడిచిన దృశ్యం చూసి కాలనీ ప్రజలు, తోటి హోంగార్డులు మౌనంగా కన్నీరు మున్నీరయ్యారు. జీవితాంతం తోడుగా ఉంటానన్న వ్యక్తికి చివరి వీడ్కోలు ఇస్తూ ఆమె వేసిన ప్రతి అడుగు అక్కడ విషాదాన్ని మరింత గాఢం చేసింది. శ్మశానవాటికలో అంత్యక్రియలు పూర్తయ్యే వరకు అక్కడున్న ప్రతి హృదయం భారంగా మారింది. అయితే తన చూపుతో మరో ఇద్దరి జీవితాల్లో వెలుగు నింపిన శ్రీనివాస్ మాత్రం అందరి మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయాడు.